తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :03, సంచిక :16 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శుక్రవారం జులై 11, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



- అందుకు అనుగుణంగా ఆర్డినెన్స్
- ఆ తరవాత స్థానిక ఎన్నికల నిర్వహణ
- తెలంగాణ కేబినెట్ కీలకనిర్ణయం
- వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, పొన్నం

## 42శాతం బిసి రిజర్వేషన్ల
# అమలు




**హైదరాబాద్,10(తెలుగు - వెలుగు):** తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలుకు ఆర్డినెన్స్ ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. వీటి ఆధారంగానే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. కేబినెట్ విశేషాలలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామన్నారు. రిజర్వేషన్ల అమలుకు 2018లో తెచ్చిన చట్టాన్ని సవరించాలని నిర్ణయించినట్లు తెలిపారు. క్యాబినెట్ భేటీ ముగిసిన అనంతరం సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరితో కలిసి పొంగులేటి మీడియాతో మాట్లాడారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని మాట ఇచ్చామని.. ఈ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపామన్నారు. ఈ బిల్లుకు అనేక కొర్రీలు పెట్టారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో లీగల్ సమస్యలు రాకుండా అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడామన్నారు. 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని తెలిపారు. డెడికేషన్ కమిషన్ ద్వారా రిజర్వేషన్ ప్రాసెస్ పూర్తి చేస్తుందని వివరించారు. 2018లో ఉన్న చట్టాన్ని ఆర్డినెన్సు ద్వారా సవరించాలని కూడా కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరినప్పటి నుంచి

మిగతావి 2లో

## అసెంబ్లీ సమావేశాల్లో మీడియాదే
# కీలకపాత్ర

- ఉభయ సభలు సజావుగా సాగడానికి సహకరించాలి
- మీడియా సలహా కమిటీ తొలి భేటీలో స్పీకర్ ప్రసాద్ కుమార్



**హైదరాబాద్,10(తెలుగు - వెలుగు):** తెలంగాణ ఉభయ సభలు సజావుగా జరగడానికి అందరూ సహకరించాలని, ముఖ్యంగా మీడియా ప్రతినిధులు ఇందులో కీలక పాత్ర పోషించాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తెలంగాణ లేజిస్లేటివ్ మీడియా అడ్వైజరీ నూతన కమిటీ- మొదటి సమావేశం గురువారం శాసనసభ భవనంలోని కమిటీ హాల్‌లో జరిగింది. ఈ సమావేశంలో

మిగతావి 2లో

## మరోమారు యశోదాలో చేరిన
# కెసిఆర్



**హైదరాబాద్,10(తెలుగు - వెలుగు):** మాజీ సీఎం, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ మరోమారు ఆస్పత్రిలో

మిగతావి 2లో

# కల్తీకల్లుకు ఆరుగురు బలవ్వడం దారుణం

### ఒక్కో కుటుంబానికి 20 లక్షల పరిహారం చెల్లించాలి: కెటిఆర్



**హైదరాబాద్,10(తెలుగు - వెలుగు):** హైదరాబాద్‌లో కల్తీ కల్లు బారిన పడి ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని కేటీఆర్ అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలన్నారు. ఒక్కొక్క కు టుంబానికి 20 లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండి మెరుగైన చికిత్స అందించాలని కోరుతున్నట్లు కెటిఆర్ తెలిపారు. ఇంతమంది చనిపోతే ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా దారుణమని మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేస్తూ కేటీఆర్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.



## ఢిల్లీకి చేరిన
# కర్ణాటకం

### - తానే ఐదేళ్లు సిఎంగా ఉంటానని సిద్దూ ప్రకటన

**న్యూఢిల్లీ,10(తెలుగు - వెలుగు):** కర్నాటకం ఢిల్లీకి చేరింది. ఢిల్లీలో సిఎం మార్పుపై ఊహాగానాలు చెలరేగాయి. ఈ క్రమంలో సీఎంగా ఐదేళ్ల పాటు- తానే కొనసాగుతానని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తేల్చి చెప్పారు. కర్నాటకలో నాయకత్వ మార్పుపై వస్తున్న ఊహాగాహానాలను

మిగతావి 2లో

## బ్రిడ్జి దుర్ఘటనలో 15కు పెరిగిన
# మృతుల సంఖ్య

- మరో ముగ్గురి కోసం గాలింపు ముమ్మరం
- ఘటనపై విచారణ జరపాలని ప్రియాంక డిమాండ్



**గాంధీనగర్,జూలై10(తెలుగు - వెలుగు):** ప్రధాని మోదీ స్వరాష్ట్రం గుజరాత్ లో ఘోర దుర్ఘటన జరిగింది. వడోదర జిల్లాలోని పద్రా పట్టణ సమీపంలో గల మహిసాగర్ నదిపై నిర్మించిన 40 ఏళ్ల పురాత వంతెన బుధవారం ఉదయం కుప్పకూలిన విషయం తెలిసిందే. గంభీర బ్రిడ్జిలోని కొంత భాగం నదిలోకి పడిపోయింది. ఈ దుర్ఘటనలో మరణించిన వారి సంఖ్య తాజాగా 15కు పెరిగింది. ముగ్గురు వ్యక్తుల ఆచూకీ ఇంకా లభించ లేదని జిల్లా

మిగతావి 2లో



## కల్తీ కల్లు ఘటనలో బాధితుల సంఖ్య 44కి చేరిక: మంత్రి

**హైదరాబాద్,జూలై10(తెలుగు - వెలుగు):**

హైదరాబాద్ కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో బాధితుల సంఖ్య 44కి చేరింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు నలుగురు ప్రాణాలు కోల్పోయినట్లు- తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ప్రస్తుతం నిమ్స్‌లో 31 మంది, గాంధీ ఆస్పత్రిలో ఆరుగురు చికిత్స పొందుతున్నట్లు- చెప్పారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో మరో ఏడుగురికి చికిత్స అందిస్తున్నట్లు- చెప్పారు. మంగళవారం కూకట్‌పల్లి పరిధిలోని పలు కల్లు కాంపౌండ్‌లలో కల్తీకల్లు తాగి పలువురు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే.

## ఆపరేషన్ కగార్‌పై మాట్లాడితే
# అర్బన్ నక్సల్ అన్నారు

### - పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆవేదన



**హైదరాబాద్,10(తెలుగు - వెలుగు):** ఆపరేషన్ కగార్‌పై రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడిన వెంటనే తనపై అర్బన్ నక్సలైట్, దేశద్రోహి ముద్ర వేశారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సీపీఐ మఖ్దూమ్ కార్యాలయ పునఃప్రారంభంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ మాట్లాడుతూ, మఖ్దూమ్ తెలుగు నేలపై జన్మించిన గొప్ప కమ్యూనిస్టు నేత అని కొనియాడారు. సింగరేణి కార్మిక ఉద్యమంతో ఆయనకు ఆత్మీయ సంబంధం ఉందని తెలిపారు. 1974 ఫిబ్రవరి 17న జరిగిన ఈ కార్యాలయ పునాది కార్యక్రమానికి అప్పటి కాంగ్రెస్ మంత్రులు హాజరయ్యారని గుర్తు చేశారు. కాంగ్రెస్-కమ్యూనిస్టుల అనుబంధం విడదీయరానిదని స్పష్టంచేశారు. నేను ఎప్పటి నుంచో కమ్యూనిస్టు భావజాలానికి మద్దతుగా ఉన్నాను. ఈ దేశంలో లౌకికవాదం, ప్రజాస్వామ్యం నిలదొక్కుకోవాలంటే లెఫ్ట్ శక్తులు బలపడాలి. అసెంబ్లీ ఎన్నికల్లో

మిగతావి 2లో

## రైల్వేలపై కేంద్రం
# కీలక నిర్ణయం

### 2027 నాటికి దేశంలో బుల్లెట్ రైలు ప్రారంభం

- వచ్చే ఐదేళ్లలో పట్టాలకెక్కనున్న వెయ్యి కొత్త రైళ్ళు
- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి



**న్యూఢిల్లీ,జూలై10(తెలుగు - వెలుగు):** రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఐదేళ్లలో కొత్తగా వెయ్యి రైళ్లను పట్టాలు ఎక్కించాలని భారతీయ రైల్వే నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గురువారం న్యూఢిల్లీలో వెల్లడించారు. రానున్న ఐదేళ్లలో ఈ కొత్త రైల్వే సర్వీసులు ప్రారంభిస్తామని అన్నారు. 2027 నాటికి దేశంలో బుల్లెట్ రైలు ప్రారంభించడమే భారతీయ రైల్వే లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. రైల్వే ఎగుమతులు ద్వారా ప్రపంచంలోనే భారత్ కీలక పాత్ర పోషించ నుందని విశ్వాసం

మిగతావి 2లో

తెలంగాణ తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం



## మరోమారు యశోదాలో చేరిన కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

చేరారు. సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో వైద్యపరీక్షల కోసం చేరారు. వైద్యుల సూచన మేరకు ఆయన అడ్మిట్ అయ్యారు. కేసీఆర్‌కు మరోసారి డాక్టర్లు వైద్య పరీక్షలు చేస్తున్నారు. 3న కూడా ఆయన యశోద ఆసుపత్రిలో చేరారు. అప్పుడు బ్లడ్ షుగర్, సోడియం స్థాయిలు మానిటర్ చేయడానికి రెండ్రోజులు ఆసుపత్రిలోనే ఉండాలని వైద్యులు సూచించారు. ఆరోగ్యం కుదుటపడటంతో ఈనెల 5న డిశ్చార్జి అయ్యారు. వారం రోజుల పాటు- విశ్రాంతి తీసుకోవాలని, తర్వాత తర్వాత పరీక్షలు చేయాల్సి ఉంటు-ందని డిశ్చార్జి సమయంలో వైద్యులు తెలిపారు. ఈక్రమంలో వైద్య పరీక్షల కోసం కేసీఆర్ మళ్లీ యశోద ఆసుపత్రిలో చేరారు. కెసిఆర్ వరుసగా ఆస్పత్రిలో చేరడంపై బిఆర్ఎస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

## ఢిల్లీకి చేరిన కర్నాటకం

(మొదటి పేజీ తరువాయి)

కొట్టిపారేశారు. ప్రస్తుతానికి కర్నాటక సీఎం కుర్చీ ఖాళీ లేదన్నారు. డీకే శివకుమార్‌ను ముఖ్యమంత్రిని చేయడం కోసం తనను కాంగ్రెస్ హైకమాండ్ రాజీనామా చేయమన్నట్లు- జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని చెప్పారు. నాయకత్వం రొటేషన్‌పై పార్టీ హైకమాండ్ టైంలైన్ లేదా సూచనలు ఏవీ చేయలేదని సిద్ధరామయ్య వెల్లడించారు. తాను రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ కోరారని, అయితే ఇప్పటివరకూ దానిపై ఎలాంటి కన్ఫర్మేషన్ లేదని ఆయన తెలిపారు.

## ఆపరేషన్ కగార్‌పై మాట్లాడితే అర్బన్ నక్సల్ అన్నారు

(మొదటి పేజీ తరువాయి)

కూడా కాంగ్రెస్‌తో పాటు- కమ్యూనిస్టులతో కలిసి విజయాన్ని సాధించాం అని తెలిపారు.కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించిన ఆయన, ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీ భూసంపదను కార్పొరేట్ కంపెనీలకు దక్కించేందుకు ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. మావోయిస్టులు చర్చలకు సిద్ధమని ప్రకటించినా, కేంద్రం మానవతా దృక్పథంతో కాకుండా మారణయత్నాలతో ముందుకు వెళుతోంది. ఇది బాధాకరం అని అన్నారు. ఇక ఎలక్షన్ కమిషన్ వ్యవహారాలపై కూడా ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. కొన్ని వ్యక్తులకు లాభం చేకూర్చే విధంగా ఈ సంస్థ మారిందని, ఇది ప్రజాస్వామ్యానికి శోచనీయ పరిణామమని విమర్శించారు.

## రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తం చేశారు. ఇక రైల్వే ద్వారా సరుకు రవాణాలో ఇది దేశానికే వెన్ను ముకగా నిలవనుందన్నారు. గత 11 ఏళ్లలో దేశవ్యాప్తంగా 35 వేల కిలోమీటర్ల మేర కొత్త రైల్వే ట్రాక్‌ను నిర్మించామని వివరించారు. ఇది జర్మనీ దేశంలోని మొత్తం రైల్వే ట్రాక్‌తో సమానమని సోదాహరణగా చెప్పారు. ఒక్క ఏడాదిలోనే 5,300 కిలోమీటర్ల మేర ట్రాక్‌ను భారతీయ రైల్వే నిర్మించిందని చెప్పారు.ఏడాదిలో 30 వేల వ్యాగిన్లు, 15వందల లోకోమోటివ్ లను భారతీయ రైల్వే తయారు చేస్తుందని పేర్కొన్నారు. ఇది ఉత్తర అమెరికా, యూరప్ తయారు చేస్తున్న రైల్వే వ్యాగిన్ల కంటే అధికమన్నారు. మరోవైపు భారతీయ రైల్వేలో పెట్టబడులు రూ. 2 వేల కోట్ల నుంచి రూ. 2.25 లక్షల కోట్లు ఏగబాకాయని చెప్పారు. అందులో రూ. 20 వేల కోట్లు.. పీపీపీ ద్వారా అదనంగా వచ్చాయని ఆయన వివరించారు. జపాన్ సహకారంతో బుల్లెట్ రైలు తయారు చేస్తున్నామన్నారు. ఇది 2026 నాటికి పూర్తవుతుందని భావిస్తున్నామని తెలిపారు. 2027లో దీనిని ప్రారంభిస్తామన్నారు. ఇక ఏడాదిలో రైళ్లు పట్టాలు తప్పిన ఘటనలు 170 నుంచి 30కి తగ్గాయన్నారు. మొత్తంగా పరిశీలిస్తే.. రైలు ప్రమాదాలు 80 శాతం మేర తగ్గాయని వివరించారు. ట్రాకులు అప్ గ్రేడ్ చేయడం.. పాయింట్స్, సిగ్నలింగ్ వ్యవస్థలను ప్రతి రోజు సమీక్షించడం ద్వారా ఈ ప్రమాదాల నివారించడం సాధ్యమైందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వివరించారు.

## మల్నాడు డ్రగ్ పార్టీ కేసులో దర్యాప్తు ముమ్మరం

### - 9 పబ్స్‌పై కేసులు నమోదు..నోటీసులు జారీ

**హైదరాబాద్,జూలై10(తెలుగు - వెలుగు):**మల్నాడు రెస్టారెంట్ డ్రగ్ పార్టీ కేసులో ఈగిల్ టీమ్ దర్యాప్తును ముమ్మరం చేసింది. 9 పబ్స్ పైన ఈగల్ కేసులు నమోదు చేసింది. ఇప్పటికే, పబ్బుల యజమానులకు నోటీసులు జారీ చేసింది. వచ్చే వారం తమ ఎదుట హాజరు కావాలని పబ్బు యజమానులకు నోటీసులు అందజేశారు. మల్నాడు రెస్టారెంట్ సూర్యతో ముగ్గురు పబ్ యజమానులతో సంబంధాలు ఉన్నట్లు- సమాచారం. మూడు పబ్స్ యజమాలతో కలిసి డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లుగా ఈగల్ టీమ్ గుర్తించింది. అయితే, పబ్బుల్లో డ్రగ్స్ పార్టీ కోసం ప్రిజం పబ్, ఫామ్ పబ్, బర్డ్ బాక్స్ పబ్, బ్లాక్ 22 పబ్, వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్స్ కు చెందిన యాజమాన్యాలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. అయితే, వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్, బ్రాడ్ వే యజమానులపై పోలీసులు కేసు నమోదు చేశారు. క్వాక్ పబ్ రాజా శేఖర, కోరా పబ్ పృధ్వి వీరమాచినేని, బ్రాడ్ వే పబ్ ఓనర్ రోహిత్ మాదిశెట్టిలపై కేసు నమోదు చేసినట్లు- తెలిపారు. ఈ ముగ్గురు పబ్బు యజమానులతో కలిసి డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లు- సూర్య పేర్కొన్నారు.

## 42శాతం బిసి రిజర్వేషన్ల అమలు

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం 19 కేబినెట్ సమావేశాలు జరిగాయని గుర్తు చేశారు. నేటి వరకు 23 శాఖలకు సంబంధించి 327అంశాలపై ఈ కేబినెట్లలలో చర్చ జరిగిందని వివరించారు. 321 అంశాలను కేబినెట్ ఆమోదించింద న్నారు. కేబినెట్ ఆమోదించిన అన్ని అంశాల అమలుపై ఈ రోజు సమావేశంలో చర్చించామని తెలిపారు. కేబినెట్ ఆమోదించిన 96 శాతం అంశాలు అమలులోకి వచ్చాయని వివరించారు. మళ్లీ జులై 25న కేబినెట్ సమావేశం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రతి మూడు నెలకొకసారి కేబినెట్ నిర్ణయాలపై చర్చిస్తామ న్నారు. ఇక అమిత్, సెయింట్ మేరీ విద్యా సంస్థలను యూనివర్సిటీలుగా గుర్తిస్తూ కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. రాష్ట్రంలో గోశాలలకు కొత్త పాలసీ తీసుకు వస్తున్నట్లు- వివరించారు. అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల భూ సేకరణ పూర్తి చేయాలని కూడా నిర్ణయించామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ అంశంలో న్యాయ సమస్యలపై చర్చించేందుకు రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌ను ఈ కేబినెట్ సమావేశానికి ఆహ్వానించామన్నారు. ఆయనతో ఈ అంశంపై చర్చించామని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం.. మార్చిలోపు మరో లక్ష ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేయ్యాలని నిర్ణయించామని చెప్పారు. దేశానికే ఆదర్శంగా రాష్ట్రంలో కులగణనను విజయవంతంగా పూర్తిచేశాం అని పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 17వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చేందుకు జాబ్ క్యాలెండర్ సిద్ధంగా ఉందన్నారు. మార్చిలోపు లక్ష ఉద్యోగాలు ఇచ్చేందుకు మంత్రివర్గంలో నిర్ణయించామని తెలిపారు. ఇప్పటికే 60వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. గోశాల పాలసీపై చర్చ చేశామని చెప్పారు. ఎంకేపల్లి, యాదగిరిగుట్ట, వేములవాడలలో అత్యాధునిక గోశాలలు నిర్మించాలని నిర్ణయించామన్నారు. 82 కోట్ల చేప పిల్లలను ఈసారి చెరువుల్లో పెంచడానికి రూ. 120 కోట్లు- విడుదల చేశామని తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. గతంలో పదేళ్లపాటు- రిజర్వేషన్లు అమలయ్యేలా చేసిన చట్టానికి సవరణ చేయాలని కూడా ఈ కేబినెట్‌లో నిర్ణయించారు. ముఖ్యంగా పంచాయతీరాజ్ చట్టంలో సవరణలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. దీనికి సంబంధించిన ఆర్డినెన్స్‌ను త్వరలో జారీ చేయాలని యోచిస్తోంది. ఇదే కారణంగా రాష్ట్ర అసెంబ్లీని ప్రోరోగ్ చేసినట్లు సమాచారం. అలాగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని నిర్వహించే దిశగా ప్రభుత్వం ఆలోచనలో ఉంది. ఇకపై హైకోర్టు ఆదేశాల ప్రకారం, సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిచేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కేబినెట్‌లో ఈ అంశంపై కూడా కీలక చర్చ జరిగినట్టు తెలుస్తోంది. వర్షాకాలం ప్రారంభమై ఉన్న నేపథ్యంలో, భారీ వర్షాలు, వరదల పరిస్థితులను ఎదుర్కొనడంలో అవసరమైన ముందస్తు చర్యలు, సహాయ చర్యల అమలుపై కూడా ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. గత కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించడంతో పాటు-, ఇప్పటికే చేపట్టిన కార్యక్రమాల పురోగతిపై కూడా మంత్రివర్గం సమీక్షించింది.

## అసెంబ్లీ సమావేశాల్లో మీడియాదే కీలకపాత్ర

(మొదటి పేజీ తరువాయి)

శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కో చైర్మన్ పరిపూర్ణాచారి,కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ముందుగా కమిటీ- చైర్మన్, కో చైర్మన్ కమిటీ సభ్యులకు స్పీకర్, చైర్మన్, మంత్రి, సెక్రటరీలు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ లేజిస్లేటివ్ మీడియా అడ్వైజరీ నూతన కమిటీ- చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస రెడ్డి , కో చైర్మన్ పరిపూర్ణాచారి మరియు సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో కీలకమైన శాసనసభ, మండలి గౌరవం, ప్రాధాన్యతలను కాపాడుతూ మీడియా సలహా మండలి ద్వారా మీ వంతుగా సేవలను అందించడం మంచి అవకాశం అని చెప్పారు. సీనియర్ జర్నలిస్టులుగా మీరు ఎంతో అనుభవం ఉన్నవారని, ఉభయ సభలు సజావుగా జరగడానికి తమ వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందించాలని కోరారు. మనందరం కలిసి శాసనసభ, శాసనమండలి సమావేశాలు సజావుగా జరిగి, అర్థవంతమైన చర్చల జరిగే విధంగా చేయడం ద్వారా రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలని అందరి ఉద్దేశం అని వ్యాఖ్యానించారు. శాసనసభ సమావేశాల సమయంలోనే కాదు, ఇతర సమయాలలో కూడా శాసనసభ కు సంబంధించిన వార్తలకు తగు ప్రాధాన్యత ఇవ్వాలని మీడియాకు విజ్ఞప్తి చేశారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. శాసనసభ ,శాసనమండలి సమావేశాలు సజావుగా నడవాలి అంటే మీడియా పాత్రనే కీలకమని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ- సభను హుందాగా నడవడానికి అన్ని విధాలుగా సహకారం అందించాలని, రానున్న రోజుల్లో శాసన సభ,శాసన మండలి ఒకే భవనంలోకి రాబోతున్నాయి కావున కొన్ని చేంజెస్ కూడా చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మీడియా కమిటీ- సభ్యులకు ఎలాంటి సహాయం కావాలన్న అన్ని వేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ... శాసనసభ, శాసన మండలి వ్యవహారాలలో మీడియాకు బాధ్యతను కల్పించడానికి, మరింత పాత్రను పోషించడానికే మీడియా అడ్వైజరీ కమిటీని నియమించినట్లు తెలిపారు. ఉభయ సభల నిర్వాహణలో అందరి సహకారాన్ని కోరారు. సమావేశాల సందర్భంగా మీడియా ప్రతినిధులకు అవసరమైన సౌకర్యాలు, వసతులపై ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా సమావేశాల సందర్భంగా జారీ చేసే పాస్ ల విషయంలో కమిటీ సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, మంచి వాతావరణంలో సమావేశాలు జరిగే విధంగా అందరం కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. కమిటీ- చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... సమావేశాల సందర్భంగా కవరేజ్ చేసే మీడియా ప్రతినిధులందరికి పాస్ లు అందే విధంగా సూచనలను అందిస్తామని స్పష్టం చేశారు. మీడియా ప్రతినిధులకు అవసరమయ్యే సౌకర్యాలపై అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సూచనలను చేస్తామని తెలిపారు.

## బ్రిడ్జి దుర్ఘటనలో 15కు పెరిగిన మృతుల సంఖ్య

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ అనిల్ ధమేలియా తెలిపారు. 'బ్రిడ్జి కూలిన ఘటనలో మరణించిన వారి సంఖ్య 15కు పెరిగింది. ముగ్గురు వ్యక్తులు గల్లంతయ్యారు. వారి కోసం సహాయక బృందాలు తీవ్రంగా గాలిస్తున్నాయని తెలిపారు. 900 మీటర్ల పొడవున్న ఈ వంతెనలోని రెండు పిల్లర్ల మధ్య ఉన్న స్లాబ్ ఒక్కసారిగా కుప్పకూలి నీటిలో పడిపోయింది. దీంతో ఆ స్లాబ్ మీద ఉన్న రెండు ట్రక్కులు, రెండు వ్యాన్లు, ఓ ఆటోరిక్షా, మరో బైక్ నీటిలో పడిపోయినట్టు- పేర్కొన్నారు. అప్పుడే స్లాబ్ చివరివరకూ వచ్చిన ఓ పెద్ద ట్యాంకర్ ప్రమాదకరంగా వేలాడిందని, మరో వాహనం కూడా ఇలాగే నిలిచిపోయిందని తెలిపారు. సెంట్రల్ గుజరాత్, సౌరాష్ట్రను గంభీర వంతెన కలుపుతుంది. తాజా ఘటనతో ఇరు ప్రాంతాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.ఇదిలావుంటే వడోదరలో గంభీర బ్రిడ్జి కూలిపోయిన ఘటనపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా తీవ్రంగా స్పందించారు. ఈ దుర్ఘటనలో 15 మంది ప్రాణాలు కోల్పోయారన్న ప్రియాంక గాంధీ.. భారీ బ్రిడ్జి కూలడంపై సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాద ప్రాంతంలో రెండవ రోజు కూడా సహాయక చర్యలు కొనసాగుతున్నప్పటికీ, అదే సమయంలో దర్యాప్తు కూడా జరగాలని ప్రియాంక గాంధీ అన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా ఈ అంశంపై స్పందించారు. కేంద్రంలోని బిజెపి నాయకత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. గుజరాత్ వంతెన కూలిపోవడం, అహ్మదాబాద్ విమాన ప్రమాదం వంటి ఇటీవలి విషాదాలు నాయకత్వ సంక్షోభం, అవినీతి, అసమర్థత ఫలితంగా జరిగాయని ఆరోపించారు.

# హెచ్‌సీఏలో రెండేళ్లలో 170 కోట్ల గోల్‌మాల్

**హైదరాబాద్,జూలై10(తెలుగు - వెలుగు):** హెచ్‌సీఏలో రెండేళ్లలో 170 కోట్ల రూపాయలు గోల్‌మాల్ జరిగినట్లు సీఐడీ గుర్తించింది. ప్లేయర్స్ ఎంపికలో అవినీతి చేసినట్లు సీఐడీ విచారణలో వెల్లడైంది. హెచ్‌సీఏ సభ్యులు ప్లేయర్స్ తల్లి దండ్రులు నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేశారు. హెచ్‌సీఏలో చెక్ పవర్‌ను దుర్వినియోగం చేసినట్లు- తేలింది. బీసీసీఐ ద్వారా వచ్చిన నిధుల్లో గోల్‌మాల్ జరిగిందని సీఐడీ పేర్కొంది.హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావును తెలంగాణ సీఐడీ పోలీసులు బుధవారం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఐపీఎల్ 2025 సమయంలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో టికెట్ల వివాదం నేపథ్యంలో చేపట్టిన దర్యాప్తులో ఆర్థిక అక్రమాలు వెలుగుచూడటంతో.. జగన్‌మోహన్‌ని సీఐడీ అదుపులోకి తీసుకుంది. జగన్‌మోహన్‌తోపాటు- హెచ్‌సీఏ కోశాధికారి శ్రీనివాస్ రావు, సీఈవో సునీల్, ప్రధాన కార్యదర్శి రాజేందర్



యాదవ్, ఆయన భార్య కవితలను సీఐడీ అరెస్ట్ చేసి విచారించింది. ఈ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఎస్ఆర్‌హెచ్ నుంచి కాంప్లెమెంట్రీ- పాస్‌లను సైతం బ్లాక్‌లో అమ్ముకొని నిందితులు సొమ్ము చేసుకున్నారు. క్రీడాకారుల కోసం ఉపయోగించాల్సిన కాంప్లెమెంటరీ పాస్‌లలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని తేలింది. ఎస్ఆర్‌హెచ్‌పై జగన్మోహన్ రావు వేధింపుల వ్యవహారంలో యాజమాన్యం స్టేట్‌మెంట్‌ను సీఐడీ రికార్డ్ చేసింది. ఐపీఎల్ 2025 టికెట్ల కోసం జగన్‌మోహన్ రావు బ్లాక్‌మెయిల్‌కు పాల్పడినట్లు- ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఎస్ఆర్‌హెచ్,హెచ్‌సీఏ మధ్య టికెట్ల వివాదం నెలకొనడంతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఆ నివేదిక ఆధారంగా దర్యాప్తు చేయాలని సీఐడీని ప్రభుత్వం ఆదేశించింది. ఎస్ఆర్‌హెచ్, టీ-సీఏ ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా సీఐడీ ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసింది. ఆర్థిక అక్రమాలు, పత్రాల ఫోర్జరీ, బ్లాక్‌మెయిలింగ్, బెదిరింపులు, నిధుల మళ్లింపు విడుదల వంటి ప్రాథమిక ఆధారాలు సీఐడీ సేకరించింది. నివేదిక ఆధారంగా సీఐడీ కేసు నమోదు చేసి జగన్‌మోహన్ రావును అరెస్ట్ చేసింది.

## సిట్ విచారణకు సహకరించని ప్రభాకర్ రావు

- సుప్రీంలో పిటిషన్ వేయనున్న సిట్ అధికారులు

**హైదరాబాద్,జూలై10(తెలుగు - వెలుగు):** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి సిట్ అధికారులు ఢిల్లీకి వెళ్లారు. వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్, సిట్ అధికారి ఏసీపీ వెంకటగిరి ఢిల్లీకి చేరుకున్నారు. ఇప్పటివరకూ ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును సిట్ అధికారులు ఐదుసార్లు విచారించారు. ఐదుసార్లు సుమారు నలభై గంటలపాటు ప్రభాకర్‌రావును సిట్ విచారించింది. అయితే విచారణలో సమాధానాలు చెప్పకుండా ఎస్ఐబీ మాజీ చీఫ్ అధికారుల సహనాన్ని పరీక్షించారు. ఈ క్రమంలో ప్రభాకర్ రావు విచారణకు సహకరించకపోవడంతో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. సుప్రీంకోర్టులో ప్రభాకర్ రావుకు ఉన్న రిలీఫ్ రద్దు చేయాలంటూ పిటిషన్ దాఖలు చేయాలని సిట్ అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగానే డీసీపీ విజయ్ కుమార్, ఏసీపీ వెంకటగిరి ఢిల్లీకి వెళ్లారు. గురువారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు. పిటిషన్‌లో ప్రభాకర్ రావు మినహాయింపులు రద్దు చేయాలని కోరనున్నారు. ప్రభాకర్ రావును



కస్టోడియల్ విచారణ చేస్తే కీలకమైన విషయాలు వెలుగు చూస్తాయని సిట్ అధికారులు భావిస్తున్నారు. మరోవైపు ప్రభాకర్ రావును ఆగస్టు ఐదు వరకు అరెస్టు చేయవద్దంటూ సుప్రీంకోర్టు ఇదివరకే ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు ఢిల్లీకి వెళ్లి సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే, ఇప్పటివరకూ సిట్ అధికారులను ప్రభాకర్ రావు తప్పుదోవ పట్టించే విధంగానే సమాధానాలు చెబుతూ వచ్చారు. తనకేమీ సంబంధం లేదని, తన పైస్థాయి అధికారులు ఇచ్చిన ఆదేశాలనే అమలు చేశానని, వ్యక్తిగతంగా ఫోన్ ట్యాపింగ్ చేయమంటూ ఎవరికీ ఉత్తర్వులు ఇవ్వలేదంటూ చెప్పుకొచ్చారు. కానీ ఈ కేసులో అరెస్ట్ అయిన ఐదుగురు నిందితులు ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం.. ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే తాము ఇదంతా చేశామని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో ఆగస్టు 5 వరకు ప్రభాకర్ రావును అరెస్ట్ చేయొద్దంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు ఇవ్వడంతో..సిట్ అధికారులకు ఆయన డిఫెన్సివ్ మోడ్‌లోనే సమాధానాలు చెబుతూ వస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సుప్రీం ఇచ్చిన మినహాయింపులను రద్దు చేస్తే ఎస్ఐబీ మాజీ చీఫ్‌ను కస్టోడియల్ విచారణకు తీసుకునే అవకాశం ఉంటు-ంది. ఈ మేరకు ప్రభాకర్ రావుకు ఇచ్చిన మినహాయింపులు రద్దు చేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాలని సిట్ అధికారులు నిర్ణయించారు.

## స్కూలు బస్సులో మంటలు

- విద్యార్థులకు తప్పిన ముప్పు





**సంగారెడ్డి,జూలై10(తెలుగు - వెలుగు):** సంగారెడ్డి జిల్లాలో కిష్టారెడ్డిపేటలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బస్సులో మంటలు చెలరేగాయి. ఔటర్ రింగ్ రోడ్డు కు సమీపంలో రెడ్లగడ్డలో విద్యార్థులను బస్సులోకి ఎక్కిస్తున్న క్రమంలో మంటలు అంటుకున్నాయి. వెంటనే విద్యార్థులను బస్సు డ్రైవర్, క్లీనర్ కిందకు దించేశారు. చూస్తుండగానే బస్సు మొత్తం మంటలు వ్యాపించాయి. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పేశాయి. బస్సు పాక్షికంగా కాలిపోయిందని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. ప్రాణాపాయ తప్పడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. షార్ట్ సర్క్యూట్ తోనే బస్సులో మంటలు అంటుకున్నట్టు- సమాచారం.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శుక్రవారం,
11 జులై 2025





ఏఐసీసీ ఆదేశాల మేరకు ఈనెల 15వ తేదీలోపు జిల్లా పార్టీ సంస్థాగత నిర్మాణం పూర్తి చేసే ప్రక్రియలో భాగంగా టీపీసీసీ జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట్ స్వామి గార్ల ఆధ్వర్యంలో నిన్న బేగంపేట టూరిజం ప్లాజాలో ఏర్పాటు చేసిన ఉమ్మడి మెదక్ జిల్లా సన్నాహక సమావేశంలో ఇంచార్జ్ టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, అబ్జర్వర్లు, టీపీసీసీ జనరల్ సెక్రటరీలు, డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ ముఖ్య నేతలు, నియోజకవర్గ ఇంచార్జీలతో కలిసి పాల్గొన్న నీలం మధు ముదిరాజ్..

## బాల రాజేశ్వరి పీఠంలో గురుపౌర్ణమి వేడుకలు



**తెలుగు - వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి పాత ఊర్లో శ్రీ బాల రాజేశ్వరి పీఠంలో కొలువుదీరిన షిరిడి సాయినాధునికి గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.గురువారం వేదపండితులు రెడ్డి సురేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, సాయిబాబాకి ప్రత్యేక అలంకరణ, ఓం సాయి శ్రీ సాయి జయజయ సాయి నామ జపం, సాయి చాలీసా పారాయణ నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ శర్మ మాట్లాడుతూ భక్తులకు గురు పౌర్ణమి విశిష్టత వివరించారు. భక్తులు సాయినాధుని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారని ఈ సందర్భంగా రెడ్డి సతీష్ తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంచాలి: ఎమ్మెల్యే నల్లమిల్లి



**తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** పర్యావరణాన్ని పరిరక్షించడం కోసం ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం అనపర్తి శ్రీ రామారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో పేరెంట్స్,టీచర్స్ ఆత్మీయ సమావేశం (మెగా పిటిఎం-2.0) కార్యక్రమంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి టిబి ముక్త్ పోస్టర్ ఆవిష్కరించి టిబి ముక్త్ భారత్ ద్వారా టీబిని అరికట్టే ప్రయత్నం జరుగుతుందని చెప్పి ప్రతి ఒక్కరూ టీబీని నివారించాలని సూచించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు, సంస్కరణలను తీసుకొచ్చి విద్య వ్యవస్థను సమూలంగా మార్పులు చేస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని ఎమ్మెల్యే చెప్పారు. పలువురు అధికారులు,ఎన్డిఏ నేతలు పాల్గొన్నారు.

## ప్రతి నెల పౌర్ణమి రోజున అన్నదానం

**సదాశివపేట జూలై 10 తెలుగు వెలుగు ప్రతినిధి:** చాపల కేరి శ్రీ మహంకాళి మందిరంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు కుంకుమార్చన, అభిషేకం, హారతి ఇవ్వడం జరుగుతుంది. పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి నెల పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్ల సుధాకర్, హనుమంతు, శంకర్, సతీష్, మహేష్, శంకర్, చాపల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## జిన్నారం జీవనజ్యోతి జ్యోతిర్లింగం క్షేత్రం అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి





**జిన్నారం:** మండల కేంద్రమైన జిన్నారంలో నిర్మిస్తున్న జీవనజ్యోతి జ్యోతిర్లింగం శివాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో దైవభక్తిని పెంపొందించేలా దేవాలయాలు నిర్మించడం సంతోషకరమన్నారు. జీవనజ్యోతి జ్యోతిర్లింగం క్షేత్ర అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. దేవాలయం నిర్మాణ అంశంలో ప్రతి ఒక్కరి సహకారంతో ముందుకు వెళ్లాలని సూచించారు. పటాన్చెరు నియోజకవర్గం వ్యాప్తంగా సొంత నిధులచే ఇప్పటివరకు 200 పైగా దేవాలయాలు నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్తులోనూ నిర్మించబోతున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరిలో పరమతసహనం పొందించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## మాజీ ఉపసర్పంచ్ బాలపీరు,కురుమయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



చిన్నంబావి మండలం చిన్నమారు గ్రామానికి చెందిన బీఆర్ ఎస్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ బలపీరు,కురుమయ్య గార్ల ను కాంగ్రెస్ గూండాలు దాడి చేసి చంపాలని చూశారుసోమవారం ఉదయం పొలం పనులు చేస్తున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ గూండాలు మారణాయుధాలతో దాడి చేసి తలపైన బలంగా కొట్టారు దాడి జరిగింది అని పోలీసులను ఆశ్రయించగా వారు పట్టించుకో పోగా తిరిగి దురుసుగా ప్రవర్తించారని ఆరోపించారుపోలీసుల దగ్గరకు వెళ్తే న్యాయం చేయాల్సిన పోలీసులే అధికార పార్టీ కాంగ్రెస్ నాయకుల అండదండలతో తిరిగి మమ్మల్ని తప్పు పడుతున్నారుదాడి చేసిన కాంగ్రెస్ పార్టీ గుండాలపైన అటెంప్ట్ మర్డర్ కేసు నమోదు చేయాలని బాధితులకు న్యాయం జరిగే వరకూ బిఆర్ఎస్ పార్టీ తరఫున పోరాడుతామని అన్నారుబాధితులకు న్యాయం జరగకుంటే పోలీస్ స్టేషన్ ముందు ధర్నాకు సైతం సిద్ధంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గారు సూచించారుచిన్నంబావి మండలంలో అధికార పార్టీ కాంగ్రెస్ నాయకుల దౌర్జన్యాలు పెరిగిపోయాయని శ్రీధర్ రెడ్డి హత్య మరువకముందే ఇలాంటి దాడులు జరుగుతున్నాయని దాడుల సంస్కృతి మంచిది కాదని ఎల్లకాలం అధికారం వారిదే ఉండదని గుర్తుపెట్టుకోవాలని అన్నారుఈ సందర్భంగా వారితో పాటు మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ గారు, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి గారు,మాజీ సర్పంచ్ మధు,సీనియర్ నాయకులు శివ రెడ్డి గారు, మాల కృష్ణయ్య,రాజు,బోయ బాబు,శ్రవణ్ కుమార్ రెడ్డి,నాయకులు ,తదితరులు ఉన్నారు

## కర్ణాటక చిన్నారికి మంత్రి దామోదర చేయూత

- నిమ్స్‌లో ఉచితంగా గుండె ఆపరేషన్ చేయించిన మంత్రి
- సెక్రటేరియట్‌లో మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన పాప కుటుంబం



**హైదరాబాద్ జూలై 10తెలుగు వెలుగు ప్రతినిధి:** తీవ్ర గుండె జబ్బుతో బాధపడుతున్న చిన్నారికి మంత్రి దామోదర చేయూతనందించారు. నిమ్స్‌లో ఆ పాపకు ఉచితంగా ఆపరేషన్ చేయించి ఔదార్యాన్ని చాటుకున్నారు. కర్ణాటకకు చెందిన చంద్రకాంత్ దంపతులు హైదరాబాద్‌లోని మలక్‌పేట్ ప్రాంతంలో నివసిస్తూ, అక్కడే ఓ హోటల్‌లో పని చేసుకుంటున్నారు. చంద్రకాంత్ దంపతుల 8 ఏండ్ల పాప ఐశ్వర్య తరచూ అనారోగ్యం బారిన పడుతుండడంతో, ఆమెను స్థానికంగా ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో చూపించారు.పాపకు గుండె జబ్బు ఉన్నదని, ఆపరేషన్ చేయకపోతే పాప ప్రాణాలకు ప్రమాదం అని అక్కడి డాక్టర్లు తెలిపారు. ఆపరేషన్ కోసం కనీసం 5 లక్షలు ఖర్చు అవుతుందని తెలిపారు. దీంతో చంద్రకాంత్ దంపతులు కుంగిపోయారు.కర్ణాటకకు చెందిన కుటుంబం కావడంతో వారికి ఆరోగ్యశ్రీ కార్డు, రేషన్ కార్డు లేవు. ఆధార్ కార్డు కూడా కర్ణాటకకు చెందినవే ఉన్నాయి.ఈ నేపథ్యంలో బాధిత కుటుంబ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారిని కలిసి, పాప కండీషన్ గురించి తెలియజేసింది.దీంతో చలించిన మంత్రి, పాపను నిమ్స్‌లో అడ్మిట్ చేయించారు. వెంటనే ఆమెకు అవసరమైన ఆపరేషన్ చేయాలని, పూర్తి చికిత్స ఉచితంగా అందించాలని ఆదేశించారు.మంత్రి గారి ఆదేశాలతో నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప పాప ఆపరేషన్‌కు అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఈ నెల 4వ తేదీన గుండె వైద్య నిపుణులు గోపాల్, ప్రవీణ్ నేతృత్వంలోని డాక్టర్ల బృందం పాపకు విజయవంతంగా శస్త్రచికిత్స చేశారు. పాప పూర్తిగా కోలుకోవడంతో పాపను డిశ్చార్జ్ చేశారు.చంద్రకాంత్ దంపతులు పాపతో వచ్చి గురువారం సెక్రటేరియట్‌లో మంత్రి దామోదర రాజనర్సింహ గారిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. పాప ప్రాణాలు కాపాడిన దేవుడంటూ భావోద్వేగానికి లోనయ్యారు.ఈ సందర్భంగా వారికి భరోసానిచ్చిన మంత్రి, పాపను అప్యాయంగా పలకరించారు. ఆమెను జాగ్రత్తగా చూసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు.

## మాజీ ఎమ్మెల్యే సత్తి దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం





**తెలుగు - వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** ఆంధ్ర శిరిడిగా పేరుగాంచిన బిక్కవోలు మండలం బలభద్రపురం సాయిబాబా ఆలయంలో ఘనంగా నిర్వహించిన గురు పౌర్ణమి వేడుకలో అనపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం ముందుగా మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులకు పూర్ణకుంభంతో ఆలయ కమిటీ చైర్మన్ పురుషోత్తమ రెడ్డి, సభ్యులు పడాల వెంకటరెడ్డి సత్తి సుబ్బారెడ్డి సత్తి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొవ్వూరి వెంకటరామారెడ్డి, ఉప సర్పంచ్ వెంకటరెడ్డి, ఎంపీటీసీలు సబ్బెళ్ళ సుజాత వీర్రాఘవ రెడ్డి, మేడపాటి ఆనందరెడ్డి,కోనాల రామకృష్ణారెడ్డి, నల్లమిల్లి వెంకట కృష్ణారెడ్డి, కొవ్వూరి సత్తిరెడ్డి (ఫైనాన్స్ సత్తిబాబు), హై స్కూల్ కమిటీ మాజీ చైర్మన్ మామిడాల వీరబాబు, పార్టీ నేతలు కొవ్వూరి వీర మోహన్ రెడ్డి, గుడిమెట్ల విశ్వనాథరెడ్డి, పోసి రెడ్డి, ద్వారంపూడి వెంకటరెడ్డి (డివిఆర్), తేతలి గౌరయ్య గారి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తడి పొడి చెత్త పై ప్రజలకు అవగాహన




పెదపూడి మండలం అచ్యుతాపురం త్రయం పంచాయతీ పరిధిలో సీఈవో లక్ష్మణరావు, ఎంపీడీవో కె నరేంద్ర రెడ్డి, ఏవో శ్రీనివాస రావు, పంచాయతీ కార్యదర్శి తరుణ్ గ్రామ పరిశీలనకు వెళ్ళి గ్రామంలో చెత్త నుండి సంపద కేంద్ర పరిస్థితి, వానపాముల తొట్టెలు, నీటి వనరుల సంరక్షణ పరిశీలించారు. గురువారం తడి చెత్త నుండి తయారు చేసే వానపాముల ఎరువు సమాజానికి ఎలా ఉపయోగపడుతుందో వివరించారు.ప్రజలకు తడి పొడి చెత్త పై అధికారులు అవగాహన కల్పించారు. అదేవిధంగా మంచినీటి ట్యాంకులో టెస్టింగ్ విధానాలు, క్లోరినేషన్ విధానం పరిశీలించారు. ప్రతి ఉద్యోగి ఒక పేద కుటుంబాన్ని దత్తత తీసుకుని వారి అవసరాలను తీర్చే పద్ధతిలో జిల్లా పరిషత్ సీఈవో ఒక బంగారు కుటుంబాన్ని (పబ్బినీడు సూర్యకుమారి, పబ్బినీడి మణికంఠ) దత్తత తీసుకున్నారు. ఈ కుటుంబ అభివృద్ధికి అన్ని విధాల సహాయపడటం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మేడపాటి సత్యనారాయణరెడ్డి, సర్పంచ్ అడబాల అనురాధ, కూటమి నాయకులు ఆరుమిల్లి ప్రసాద్ చౌదరి, పెండెం అప్పన్న, అడబాల విష్ణు, అడబాల చక్రధర్రావు, నందుల నాగబాబు, ముమ్మిడి శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆచూకీ లేని మృతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగుతుంది

- పటాన్చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి







సిగాచి పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాదంలో ఇప్పటికీ ఆచూకీ లభించని 8 మంది కార్మికుల కుటుంబాలకు కూడా రూ.1 కోటి నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేస్తూ, పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి గారు,పటాన్చెరు మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్ గారు, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ గారిని తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం లో కలవడం జరిగింది.ఈ సందర్భంగా చంద్రశేఖర్ గారిని అడిగి పూర్తి వివరాలు తెలుసుకోవడం జరిగింది. పరిశ్రమలో మొత్తం 143 మంది పని చేస్తున్న వారిలో 61 మంది సురక్షితంగా బయటపడ్డారని,16 మంది ఆసుపత్రిలో చికిత్స పూర్తి చేసి డిశ్చార్జ్ అయ్యారని,14 మంది ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని అందులో5 మందికి గాయాలు తీవ్రమైనవని,44 మంది మరణించగా,ఇంకా 8 మంది ఆచూకీ లభించలేదని తెలిపారు.అలాగే, DNA% పరీక్షల ఫలితాలు తేడాగా రావడం వల్ల కొంత ఆలస్యం జరుగుతోందని, ఫలితాలు వచ్చిన వెంటనే అధికారికంగా డెత్ సర్టిఫికెట్ జారీ చేసి,సుమారు 45రోజులలోవారి కుటుంబాలకు యాజమాన్యం నుండి లిఖితపూర్వక హామీ రూపంలో రూ.1 కోటి నష్టపరిహారం మంజూరు చేయబడుతుంది అని కూడా హామీ ఇచ్చారు.ఆదర్శ్ రెడ్డి గారు మాట్లాడుతూ, "పూర్తి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ బాధిత కుటుంబాల పక్షాన నిరంతరం పోరాడుతుంది" అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బీఆర్ఎస్.వి నాయకులు కృష్ణకాంత్, మేరాజ్ ఖాన్, రాకేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.


# యోగా గురువు గారెల వెంకటేష్‌కి గురు పౌర్ణమి సందర్భంగా ఘనంగా సన్మానం

**● భగవద్గీత గ్రంథం అందించి బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, బిల్డర్ వెంకటేశ్వర్లు**









**శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ గుల్ మోర్ పార్క్ శిరిడి సాయి బృందావనం క్షేత్రంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ రాఘవేంద్ర శర్మ జి గారికి మరియు గుల్మోర్ పార్క్ అధ్యక్షులు షేక్ కాసిం గారికి ఆర్కే సాయన్న ముదిరాజ్ గారికి మరియు మిగతా గురువులందరికి సన్మానం శుభాకాంక్షలు తెలియజేశారు రామచందర్ యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి గురువులు తల్లిదండ్రులు మీ గౌరవించాలి మనందరం విద్యాబుద్ధులు నేర్పించే గురువులను కూడా గౌరవించాలి మనం అందరం సమాజంలో ప్రతి ఒక్కరిని గౌరవం మర్యాదలతో మన జీవితం గడపాలి భగవద్గీత ప్రతి ఒక్కరూ చదవాలి అని అన్నారు గురువులందరికీ వ్యాస మహా గురుపౌర్ణమి సందర్భముగా పాదాలకు సాష్టాంగ నమస్కారం చేస్తూ గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్.భారతదేశ పూర్వకాల సంస్కృతి గురువులను పూజించి గౌరవించే గొప్ప సంప్రదాయం ఋషుల నుండి వేద కాలం నుండి కొనసాగుతూనేఉంది . భారత సంస్కృతిని ప్రపంచం మొత్తం ఒప్పుకొని అనుసరించే వాళ్ళు కూడా చాలామంది ఉన్నారు. ఈరోజు గురుపౌర్ణిమ ఉత్సవం గచ్చిబౌలి డివిజన్లోని నేతాజీ నగర్ కాలనీ సాయిబాబా దత్తాత్రేయ స్వామి సమేత మందిరంలో ఘనంగా గొప్పగా ఉత్సవం జరిగింది. భక్తులు ఎందరో మహిళలు పురుషులు బాలబాలికలు పాల్గొని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించి భోజనాలు కూడా చేయడం జరిగింది.మానవ జన్మకు తొలి గురువులు కన్నతల్లి , తండ్రి మరియు గురువుగా భావించి సంస్కారం, ఆధ్యాత్మికం, చదువు , బ్రతుకు దారి నేర్పించే గురువులు వారికీ నిండు హృదయపూర్వక నమస్సుమాంజలి అని బెరీ రామచంద్ర యాదవ్ గురువు స్థానంలో ఉన్న ప్రతి ఒక్కరికి సాష్టాంగ నమస్కారములు తెలియజేయడం జరిగింది. గురువు అనగా మంచిని నేర్పించడం. చదువు, విలువిద్య, జ్ఞానం, బ్రతుకు తెరువు దారి లాంటివి ఏవైనా మంచి బోధించి నేర్పించిన వాళ్లే గురువులు ఆ గురువులకు నా సాష్టాంగ నమస్కారములు అని రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. నేతాజీ నగర్ వాసులు మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలందరికీ వ్యాస మహర్షి గురుపౌర్ణిమ శుభాకాంక్షలు తెలియజేశారు. సాయిబాబా దత్తాత్రేయ సమేత మందిరంలో పూజారి గార్లను ఘనంగా సన్మానించడం జరిగింది. కాలనీ అధ్యక్షులైన బేరి రామచంద్ర యాదవ్ గారిని ఎన్ ఎన్ రెడ్డి గారు ఆర్కే సాయన్న ముదిరాజ్, లింగంపల్లి పెద్దలు సురేందర్ రెడ్డి గారు సన్మానించడం జరిగింది. గుల్మోర్ పార్క్ అధ్యక్షులు గురువులు ప్రొఫెసర్ కాసిం సార్ ని కూడా ఘనంగా సన్మానించడం జరిగింది. సాయిబాబా మహారాజ్ కి జై సంగారెడ్డి ఆశ్రమం నుండి హిమాలయ పర్వతాలలో తపస్సు చేసిన పెద్ద గురువు హాజరు కావడం విశేషం. గురువుల వారికి కాలనీవాసులు అభిమానులు పాధ పూజ చేయడం కూడా జరిగింది.గురు పూర్ణిమ పండుగ ప్రతి సంవత్సరం నేతాజీ నగర్ మందిరంలో జరుపడం ఆనవాయితీగా వస్తున్నది. ఆలయాల్లో ముఖ్యంగా దేవాలయం విద్యాలయం జ్ఞానం పొంది సమాజానికి మేలు చేసే గ్రంథా ఆలయం గొప్పవి. గురు పూర్ణిమ ఘనంగా జరుపుకొని భోజనాలు ముగించుకుని వెళ్లడం జరిగింది ఈ గురు పూర్ణిమ ఉత్సవంలో ఇద్దరూ పూజారులతో పాటు గుల్ మోహర్ కాలనీ అధ్యక్షులు విద్య గురువులు ప్రొఫెసర్ కాసిం సార్, నేతాజీ నగర్ కాలనీ ప్రెసిడెంట్ మరియు తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, బిసి ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, సోషల్ ఆర్గనైజర్మరియు లింగంపల్లి ముఖ్యనాయకులుఎన్ ఎన్ రెడ్డి గారు, ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి యోగ గురువు వెంకటేష్ ముదిరాజ్ గురూజీ బిల్డర్ వెంకటేశ్వర్లు మరియు బేరి రామ్ చందర్ యాదవ్ వెంకటేష్ గురూజీకి ఘనంగా సన్మానించారు ఎన్ ఎన్ రెడ్డి టెక్స్టైల్ బోటిక్ మెన్స్ షాప్ ప్రొప్రైటర్ కుషన్ రెడ్డి, సాయి బృందావన్ సాయి సేవకులు ఆగమయ్య గౌడ్, నారాయణ, అభిమానులు పెద్దలు బాలబాలికలు మహిళా మణులు కాలనీవాసులు చుట్టుపక్కల ఉన్న కాలనీ వాసులు హాజరై గురు పూర్ణిమ ఉత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది.

## ఘనంగాగురు పౌర్ణమి వేడుకలు





**సదాశివపేట జూలై 10 తెలుగు వెలుగు ప్రతినిధి:** సాయిబాబా మందిరంలో ఉదయాన్నే సాయిబాబా విగ్రహానికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మధ్యాహ్నం హారతి ఇవ్వడం జరిగింది. మధ్యాహ్న హారతిలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబాను దర్శించుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## కల్తీ కల్లు బాధితులను నిమ్స్‌లో పరామర్శించిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ





**హైదరాబాద్ జూలై 10 తెలుగు వెలుగు ప్రతినిధి:** కూకట్‌పల్లి – కల్తీ కల్లు బాధితులను నిమ్స్‌లో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పరామర్శించారు. డాక్టర్లను అడిగి బాధితుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. బాధితులందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని నిమ్స్ డైరెక్టర్ బీరప్పను మంత్రి ఆదేశించారు. మీడియాతో మంత్రి మాట్లాడారు.31 మంది నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు.అందరూ స్టేబుల్‌గా ఉన్నారు.ఒక నలుగురికి డయాలసిస్ చేస్తున్నారు.ఒక నాలుగైదు రోజుల్లో అందరూ డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉంది.ఘటనపై పూర్తిస్థాయిలో ప్రభుత్వం విచారణ చేయిస్తుంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం.ఇలాంటి ఘటనలు పునరావృతం అవకుండా చర్యలుంటాయన్నారు.

## స్కూల్ బస్సు ప్రమాదం



**సంగారెడ్డి జిల్లా జులై 10 తెలుగు వెలుగు ప్రతినిధి:** కిష్టారెడ్డిపేట సమీపంలో పెను ప్రమాదం తప్పింది. పాఠశాలకు వెళ్తోన్న ఓ ప్రైవేటు బస్సు మంటలకు ఆహుతైంది. ఈ ప్రమాదంలో అదృష్టవశాత్తూ ఎవరూ గాయపడలేదు. ప్రమాద సమయంలో స్కూల్ బస్సులో ఐదుగురు విద్యార్థులు ఉండగా.. బస్సులో పొగరావడం చూసి వెంటనే కిందకు దిగారు. ఫైరింజన్ వచ్చేలోపే బస్సు పూర్తిగా కాలిపోయింది. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## మా గ్రామ యువకుడికి డాక్టరేట్ రావడం అభినందనీయం

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ బొంతపల్లి గ్రామానికి చెందిన నేరేడు విష్ణువర్ధన్ కి డాక్టరేట్ రావడం చాలా అభినందనీయమని యువకులు ఇలాగే ముందుకు వెళ్లాలని గ్రామ పేరును జిల్లాలోనే మొదటి స్థానంగా ఉంచిన విష్ణువర్ధన్ కి శాలువాతో అభినందిస్తూ ఇంకా ఇలాంటి ఎన్నో అత్యున్నత శిఖరాలను అధిగమిస్తూ ముందుకు సాగాలని గ్రామానికి ఇలాంటి అవార్డు రావడం అభినందనీయమని గ్రామ పెద్దలు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి సురభి నాగేందర్ గౌడ్ కావలి శంకర్ యాదవ్ ఉప్పునూతల అశోక్ గౌడ్ సుదర్శన్ రాఘవరెడ్డి గారెల మల్లేష్ గ్రామ యువకులు తదితరులు బహుమతితో సత్కరించారు విష్ణువర్ధన్ మాట్లాడుతూ మీ ఆశీర్వాదంతో ఇంత స్థాయిని చేరుకున్నానని మీ అందరి ఆశీర్వాదం నాపై ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు







## సమాజంలో గురువు పాత్ర కీలకం



బొల్లారం మున్సిపల్ మోడల్ స్కూల్ లోని ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించడం జరిగింది. తల్లి తండ్రుల తర్వాత స్థానం కేవలం గురువులకే దక్కడం వెనుక వారి నిస్వార్థ సేవ మాత్రమే అని బొల్లారం మున్సిపల్ బిజెపి పట్టణ అధ్యక్షుడు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి అన్నారు. సమాజంలో గురువు పాత్ర కీలకమని భావితరాన్ని నిర్మించేది గురువులే అని ఆయన చెప్పారు.ఈ సందర్భంగా మనిషి పుట్టినప్పటి నుంచి మరణించేదాకా ప్రతి అడుగులోనూ, ప్రతిక్షణంలోనూ అతను ఏదో క్రొత్త విషయాన్ని నేర్చుకునే ప్రతి అంశం వెనుక గుప్తంగా గురువు పాత్ర ఉంటుందని, కానీ ఆ గురువుని మనమందరం ప్రత్యక్షంగా చూడగలిగేది తరగతి గదిలో విద్యనభ్యసించినప్పుడు మాత్రమేనని అన్నారు.కానీ తను నేర్చుకునే ప్రతి అంశంలో దాగి ఉన్న గురువును కూడా గుర్తుంచుకుని గౌరవించుకోవడం మనందరి బాధ్యత అని బొల్లారం మున్సిపల్ బిజెపి టౌన్ ప్రెసిడెంట్ కేజిఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి తెలియజేయడం జరిగింది.కార్యక్రమంలో టి రవీందర్ రెడ్డి సీనియర్ నాయకుడు జనరల్ సెక్రటరీ అఖిల్ మోహిత్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వార్త వ్యవస్థ చాలా గొప్పది: అందె బాబయ్య




ఒక వ్యక్తి జీవితంలో ఎదగాలన్న.. రాజకీయ నాయకులు ఉన్నతికి రావాలన్నా.. ఉద్యమం ఊపిరి పోసుకోవాలన్న.. మన చుట్టూ ఉన్న ప్రపంచం లో ఏం జరుగుతుందో తెలుసుకోవాలన్న పత్రికా వ్యవస్థ ఒకటి మార్గమని బిజెపి రాష్ట్ర కార్యదర్శి అందె బాబయ్య అన్నారు. ఆయన మాట్లాడుతూ చిన్నతనంలో పత్రికల కోసం పోతూ పడే వాళ్ళం అని, ఎన్నో విషయాలు తెలుసుకోవాలని ఆరాటం ఉండేదని అన్నారు. ఇప్పుడు సోషల్ మీడియా రూపంలో పత్రికా వ్యవస్థ చాలా విస్తృతమైందని, కానీ ప్రధాన పత్రికలు, ఛానళ్లు మినహా మిగతావి నిజాయితీగా పనిచేయడం లేదని అభిప్రాయపడ్డారు. పత్రికా వ్యవస్థలో తప్పుడు వార్తలు రాసినప్పుడు చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా ముందుకు వెళ్లాలి తప్ప దాడులకు దిగడం సరికాదని ఆయన పేర్కొన్నారు. ఎక్కడ ఏ సంఘటన జరిగిన క్షణాలలో మన ముందుంచే మేధావులు పత్రిక విలేకరులని ప్రశంసించారు. వాస్తవాలు రాసే ప్రతి జర్నలిస్టుకు తాను అండగా ఉంటానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. భారతీయ జనతా పార్టీ మీడియాకు ఎంతో ప్రాధాన్యతని ఇస్తుందని, వారి స్వేచ్ఛకు అడ్డు కాదని పేర్కొన్నారు. నాయకులుగా ఉన్నవారు గౌరవంగా ఉండాలని దాడులకు దిగడం, బెదిరింపులకు పాల్పడడం సరికాదని ఈ సందర్భంగా ఆయన అన్నారు. **విమర్శలను స్వీకరించాలి: పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి** పత్రికల ద్వారా ప్రచారాన్ని పొందడంతో పాటు విమర్శలు వచ్చినప్పుడు స్వీకరించే ధైర్యం ఉండాలని బిజెపి రాష్ట్ర నాయకుడు, పివిఆర్ ఫౌండేషన్ అధినేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో మాట్లాడే స్వేచ్ఛ అందరికీ ఉందని, అదే విషయాన్ని పాత్రికేయులు తమ పత్రికల ద్వారా వెలుగులోకి తెస్తారని అన్నారు. గత ప్రభుత్వం నిజాలని జీర్ణించుకోలేక ఎంతో మంది విలేకరులపై కేసులు పెట్టారని ధ్వజమెత్తారు. ఇలాంటి దాడులను రూపుమాపేందుకు పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మీడియా ఎంతో బాధ్యతతో కూడుకుని ఉంటుందని, దానిని కాపాడాల్సిన బాధ్యత మీడియాను వాడుకుంటున్న నాయకుల పై ఉందని అభిప్రాయపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో గత ప్రభుత్వ పెద్దలు చేసిన తప్పిదాలపై చర్చ జరగాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మీడియా ప్రతినిధులకు అన్ని విధాల భవిష్యత్తులో ఇలాంటి సమస్య వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు..



తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

శుక్రవారం,
11 జులై 2025



## సమాజానికి అండగా ఉన్నాం

- ఎల్. మోహన్ రెడ్డి, జర్నలిస్ట్




పత్రికా సంస్థలకు ప్రతి నిధులుగా సమాజానికి అండగా ఉన్నాం. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తున్నాం. స్వాతంత్ర సమరం నుంచి నీటిదాకా అన్నింటినీ భుజాన మోస్తు న్నాం. మంచి ఆశయంతో పనిచేస్తున్న మాకు స్వేచ్ఛ కావాలి. రక్షణ కల్పించాలి. దాడులను నియంత్రించాల్సిన అవసరం ఉంది.

## తెలంగాణ వచ్చాక జర్నలిస్టులపై రౌడీ షీట్ పెట్టారు: జర్నలిస్ట్ కేపీ

తెలంగాణ వచ్చాక అందరి జీవితాలు బాగుపడతాయి అన్నారు.. ముఖ్యంగా పాత్రికేయులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కానీ అటు ఉద్యమంలోనూ, ఇటు అక్షరాభ్యంలోనూ పోరాడిన మాకు కేసులే మిగిలాయి. తెలంగాణ వచ్చాక తొలి రౌడీషీటర్ గా కేసు నమోదు కాబడింది నాపైనే. ఇలాంటి వ్యవస్థలో ప్రశ్నించాలంటేనే భయమేస్తుంది.. ఇలాంటి ప్రపంచంలో ఉన్నామా.. అనిపిస్తుంది. ఈమధ్య ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రెస్ మీట్ లో ఆయన చెప్పిన విషయాన్ని రాసినందుకు నాకు 50 లక్షలు ఇవ్వాలంటూ నోటీసులు పంపారు. కానీ ఒకటి మాత్రం వాస్తవం.. మీడియాతో పెట్టుకున్న వాళ్ళు ఎవరు ఇప్పటిదాకా బాగుపడలేదు. ఎన్నో అక్రమ కేసులను ఎదుర్కొన్నాం వాటిని న్యాయపోరాటం ద్వారా పరిష్కరించుకున్నాం. ఈ తాటాకు చప్పులకు భయపడేది లేదు అద్దాలమేడలో ఉండి రాళ్లు విసిరితే అవతల వాళ్ళకి కూడా అదే గతి పడుతుందని కెపి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి ఒక సమయం వస్తుందని మీడియాతో పెట్టుకుంటే ఏం జరుగుతుందో కాలమే నిర్ణయిస్తుందని హెచ్చరించారు. మీడియాను బెదిరిస్తున్న ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి కి ఒకటే చెబుతున్నాను మీడియా జోలికి వస్తే ఊరుకునేది లేదు. మీరు ఎన్ని కుట్రలు చేసినా.. ఎన్ని కేసులు వేసిన తగ్గేదేలే.

# గురు పౌర్ణమి సందర్భంగా మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ గురువారం వివిధ ఆలయాలను దర్శించి పూజలు













**వెస్ట్ మారేడ్ పల్లి: సనత్ నగర్ (తెలుగు వెలుగు ప్రతినిధి నరేష్)** జూలై 10 వెస్ట్ మారేడ్ పల్లి లోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకున్నారు. ఆలయంలోని శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహానికి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా అభిషేకం చేసి పూజలు నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేసి ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, ఆలయ చైర్మన్ రేపాల వెంకటేశ్వర్లు, ఈవో అరుణ కుమారి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆకుల హరికృష్ణ, మహేష్ యాదవ్, సభ్యులు నర్సింగ్ రావు, రాంమోహన్, పద్మజ తదితరులు ఉన్నారు. **మోండా డివిజన్ లో...** మోండా డివిజన్ లోని పాలికా బజార్ లో గల సాయిబాబా దేవాలయాన్ని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించారు. స్వామికి పూజలు నిర్వహించారు. పూజల అనంతరం నిర్వాహకులు సన్మానించి ప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, ఆలయ కమిటీ సభ్యులు వెంకట్రావ్, శంకర్ రావు, గడ్డం రాజేష్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, ఆకుల హరికృష్ణ, నాగులు, రాములు, మహేష్ యాదవ్ తదితరులు ఉన్నారు. **బన్సీలాల్ పేట డివిజన్ లో..** బన్సీలాల్ పేట డివిజన్ లోని పద్మారావు నగర్ లో గల శ్రీ షిర్డీసాయి బాబా దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజల అనంతరం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, గురువు సాయి కుమార్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను సన్మానించి ఆశీర్వదించారు. అదేవిధంగా న్యూ బోయగూడ లోని సాయిబాబా ఆలయంలో కూడా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుర్మ హేమలత, పద్మారావు నగర్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, ఆలయ కమిటీ సభ్యులు మహేష్, పాండు, సాయి నాయకులు లక్ష్మీపతి, ప్రేమ్ కుమార్, మహేందర్ గౌడ్, కుమార్ యాదవ్, అంబులెన్స్ సురేష్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. **అమీర్ పేట డివిజన్ లో...** గురు పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ గురువారం అమీర్ పేట డివిజన్ లోని శ్రీ షిర్డీసాయి బాబా దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషు కుమారి, ఆలయ ఈ ఓ నరేందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, నామన సంతోష్ కుమార్, ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, గోపిలాల్ చౌహాన్, కూతురు నర్సింహ, బలరాం, హరిసింగ్, జితేందర్ శుక్లా, సురేష్ గౌడ్, భూపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# నిజాలు నిర్భయంగా రాయండి.. మేము మీకు అండగా ఉంటాం..

- జర్నలిస్టులకు పార్టీలు, ప్రజాసంఘాల నాయకుల భరోసా..
- వాడిగా వేడిగా ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛ రౌండ్ టేబుల్ సమావేశం..
- మీడియా స్వేచ్ఛను అడ్డుకునే హక్కు ఎవరికీ లేదు: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- ప్రజాస్వామ్యబద్ధంగా ఉండండి: మాజీ ఎమ్మెల్యే బక్కని
- మీడియా జోలికి వస్తే ఊరుకోం: బిజెపి నేత అందె బాబయ్య
- మీడియాతోనే రాజకీయాలకు భవిష్యత్తు: పివిఆర్
- హాజరైన వివిధ పార్టీలు, సంఘాల నాయకులు, జర్నలిస్టులు
- షాద్ నగర్‌లో "ఫెడరేషన్" రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం..





స్వాతంత్ర సమరం నుంచి నేటిదాకా సమాజం కోసం నిస్వార్థంగా పోరాడే జర్నలిస్టులకు అండగా ఉంటాం.. వారి స్వేచ్ఛకు ఎవరైనా అడ్డువస్తే చూస్తూ ఊరుకోం.. మీ పని మీరు చేయండి.. మీ వెంట మేమున్నాం.. అంటూ పార్టీల నేతలు, ప్రజా సంఘాల నాయకులు భరోసా ఇచ్చారు. షాద్ నగర్ పట్టణంలోని నాగులపల్లి రోడ్ లో గల సాయిరాజా ఫంక్షన్ హాల్లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) అధ్యక్ష, కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్, నరేష్, నరసింహారెడ్డిల ఆధ్వర్యంలో "ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛ" అనే అంశం మీద రౌండ్ టేబుల్ సమావేశం గురువారం జరిగింది. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు, బిజెపి రాష్ట్ర నాయకులు అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డితో పాటు వివిధ ప్రజాసంఘాల నాయకులు, స్టూడెంట్ ఆర్గనైజేషన్, కాంగ్రెస్ టిడిపి బిజెపి సిపిఎం సిపిఐ తదితర పార్టీల నాయకులు కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమం వాడి వేడిగా కొనసాగింది. **పత్రికలతోనే దేశానికి మనగడ: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్** నాటి స్వాతంత్ర సమరంలో మహనీయులతోపాటు అక్షర పోరాటం చేసి స్వరాజ్య సాధనలో పత్రికలు ఎంతో కృషి చేశాయని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. ఆ తర్వాతనే రాజ్యాంగం, ప్రజాస్వామ్య ప్రభుత్వాలు వచ్చాయని, పత్రికలను నాల్గవ స్తంభంగా గుర్తించడమే కాకుండా పూర్తిస్థాయి స్వేచ్ఛను ఇవ్వడం జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వం విలువలకు తిలోదకాలు ఇచ్చి జర్నలిస్టుల హక్కులకు భంగం కలిగించింది అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంలో పత్రికకు కూడా ఎన్నో హక్కులు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఒక్కో పార్టీకి ఒక్కో సిద్ధాంతం ఉంటుందని ఆ సిద్ధాంతం ప్రకారం అవి ముందుకు సాగుతాయని, పత్రికలు మాత్రం మంచిని ప్రోత్సహిస్తూ, చెడును విమర్శిస్తూ పెద్దన్న పాత్ర పోషిస్తాయని, నాయకులను నిజాయితీగా ముందుకు నడిపిస్తాయని అభిప్రాయపడ్డారు. కొందరు వ్యక్తుల నియంతృత్వ పోకడలను ఆయా పార్టీలకు అంటగట్టడం సమంజసం కాదని ఈ సందర్భంగా ఆయన అన్నారు. తొలి మలిదశ తెలంగాణ ఉద్యమంలోనూ పత్రికలే అండగా నిలిచి ఉద్యమాన్ని ఉధృతం చేశాయని గుర్తు చేశారు. పత్రికల కృషితో ఆవిష్కరించిన తెలంగాణలో పదవులు అనుభవిస్తూ పత్రికా ప్రతినిధులపైనే దాడి చేయడం, వీధి రౌడీల తరహాలో వ్యవహరించడం సరికాదని అన్నారు. సమాజంలో జరుగుతున్న నిజాలని చెప్తే దాడులు చేస్తారా అని ప్రశ్నించారు. చట్టసభల్లోను ప్రజాస్వామ్య పోకడలకు విరుద్ధంగా వ్యవహరించడం వారికి అలవాటే అన్నారు. తప్పులు చేస్తే మీడియా చేతులు కట్టుకొని కూర్చోదని, కచ్చితంగా ప్రశ్నిస్తుందని అన్నారు. అయితే మీడియాలో కూడా కొందరు విచ్చలవిడితనంతో ముందుకు సాగడం పలు సందర్భాలలో వివాదాలకు కారణమవుతుందన్నారు. దీనిని కూడా మీడియా ప్రతినిధులు నియంత్రించుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. జర్నలిస్టులు వాస్తవాలు రాయండి.. మీ స్వేచ్ఛకు ఎవరు అడ్డు వచ్చినా వారిని అడ్డుకొని తీరుతాం.. అని హామీ ఇచ్చారు. నా వరకు నేను నా వల్ల తప్పు జరిగితే తప్పకుండా వెలుగులోకి తేవాలని మీడియా ప్రతినిధులకు చెపుతుంటానని అన్నారు. రాజకీయంలో ఉన్నప్పుడు నిజాలని ఎదుర్కొనే ధైర్యం కూడా ఉండాలని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. నిరంతరం వార్తలు అందించే జర్నలిస్టులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. **పాపభీతి లేదు.. పాపాలకు అంతే లేదు.. మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు** తాను ఎమ్మెల్యే గా పనిచేసిన కాలంలో మనుషుల్లో, నాయకుల్లో పాపభీతి ఉండేదని ప్రస్తుతం అది ఎక్కడ కనిపించడం లేదని మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పోలీట్ బ్యూరో సభ్యుడు బక్కనీ నర్సింలు అన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం హయాంలో పత్రికా స్వేచ్ఛకు ఎంతో విలువ ఉండేదని, పత్రికలు ఏవైనా వార్తలు రాస్తే వెంటనే స్పందించి పరిష్కారం వైపు ముందడుగు వేసే వాళ్ళమని అన్నారు. ఇప్పుడు పత్రికలు వార్తలు రాస్తే దాడులు చేసే సంస్కృతి పెరిగిందని, ఇది సరి కాదని ఆయన హితువు చెప్పారు. బతకడానికి ఎంత అవసరమో అంతే సంపాదించాలని, అత్యాశ వలన ఇలాంటి నేరపురిత ఆలోచనలు వస్తాయని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఉండి స్వేచ్ఛ కోసం వెతకాల్సి రావడం బాధాకరమన్నారు. జర్నలిస్టులు కూడా స్వేచ్ఛను సక్రమంగా ఉపయోగించుకోవాలని, దుర్వినియోగం చేయకూడదని హితువు చెప్పారు. మనం సమాజానికి మంచి చేసేందుకు మన వృత్తి ద్వారా ముందుకు వెళ్తే ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదన్నారు. గత ప్రభుత్వం ధరణి ద్వారా తీసేసిన కాస్తును తిరిగి రూపొందించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్తున్నానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో అన్నారు. పత్రికా వ్యవస్థలో పనిచేసే వారికి నిరంతరం అండగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.. **వేడెక్కిన సమావేశం..** సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర సహకార సంస్థల మాజీ చైర్మన్ రాజ వరప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి పత్రిక పేరు తెలంగాణలో ఎందుకు మార్చలేదని విమర్శలు చేశారు. వ్యక్తిత్వ అనడం జరుగుతుందని ఆంధ్రజ్యోతి కథనాలపై మండిపడ్డారు. దీనిపై జర్నలిస్టు నాయకుడు కెపి కౌంటర్ ఇచ్చారు. ఏ పత్రిక ఏ పేరు పెట్టుకుంటే మీకు అభ్యంతరం ఎందుకని వారికి స్వేచ్ఛ లేదా అని ప్రశ్నించారు. పత్రిక యాజమాన్యాలను వ్యక్తిగతంగా టార్గెట్ చేయకూడదని చెప్పారు. అదేవిధంగా సిఐటియు నాయకుడు ఎన్. రాజు మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛను ప్రధాన మోదీ అడ్డుకున్నారంటూ మాట్లాడడంతో అక్కడున్న బిజెపి నాయకులు సుధాకరప్ప అభ్యంతరం వ్యక్తం చేశారు. అదే విధంగా కాంగ్రెస్ నాయకుడు రఘు, కార్మిక నేత పినపాక ప్రభాకర్ మధ్య కాసేపు స్వల్ప వాగ్వివాదం చోటుచేసుకుంది. అక్కడక్కడ ఇలాంటి సందర్భాలు ఎదురైనప్పటికీ పూర్తిస్థాయిలో కార్యక్రమం విజయవంతంగా కొనసాగడం విశేషం.

## స్వేచ్ఛను హరించవద్దు..: లక్ష్మణ్ కుమార్, యువసత అధ్యక్షుడు



ప్రజాస్వామ్య దేశంలో మీడియాకు ప్రత్యేక స్వేచ్ఛ ఉంది. మీడియా ద్వారానే ప్రతి ఒక్కరు వెలుగులోకి వస్తారు. అలాంటి మీడియాకు ఉన్న స్వేచ్ఛను హరించడం సరికాదు. మనలాంటి ఎందరినో వెలుగులోకి తెచ్చిన మీడియాకు కష్ట సమయంలో అండగా ఉండడం మన అందరి బాధ్యత..

## నాలుగో స్తంభం మీడియా..: చెంది మహేందర్ రెడ్డి, న్యాయవాది

ప్రజాస్వామ్యంలో మీడియా అనేది నాలుగో స్తంభంగా కొనసాగుతోంది. ప్రెస్ పై ఒత్తిడి ఉందా.. లేక స్వేచ్ఛగా పని చేస్తున్నారా.. అన్నది అర్థం చేసుకోవాలి. రాజకీయ పార్టీలు లేదా నేతలు, అలాగే మీడియా సంస్థలు, లేదా మీడియా ప్రతినిధుల మధ్య సమస్యలు వచ్చినప్పుడు కూర్చొని మాట్లాడి చర్చించుకుంటే పరిష్కారం అవుతుంది. దాడుల వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఎవరు అవునన్నా ..కాదన్నా నాయకులను తయారు చేసేది మీడియా మాత్రమే. బిజెపి.. కాంగ్రెస్.. కమ్యూనిస్టులు.. బీఆర్ఎస్.. విధానాలు వేరైనా అన్ని రాజకీయ పార్టీలే. ఏ పార్టీ మనుగడ సాగించాలన్న మీడియా సహకారం అవసరం. అది గుర్తించి నడుచుకోవాలి..



## పురాణ కాలం నుంచి మీడియా ప్రధానం..

**- వంగూరు గంగిరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు, కవి**



మీడియా అనేది ఇప్పటిది కాదు.. పురాణ కాలంలో కూడా ఉండేది.. ఒక విధంగా నారదుడు మీడియాల రెండు వర్గాల మధ్య వారధిగా మారిన ఇతిహాసాలను మనం చూశాం. నాయకులకు, ప్రజలకు మధ్య వారధిగా పనిచేసేది మీడియా. ప్రజల భావాలను అర్థం చేసుకొని వారి వారి సమస్యలను నాయకుల దృష్టికి తీసుకురావడమే మీడియా కర్తవ్యం. నాయకులకు నిజాన్ని ఎదుర్కొనే ధైర్యం ఉండాలి. ప్రజాస్వామ్యం రాకముందు నుంచి కూడా మీడియా ద్వారా ప్రజలను చైతన్యపరిచి స్వరాజ్యాన్ని తెచ్చుకున్న చరిత్ర మనది. అలాంటి మీడియాకు సముచిత గౌరవం ఇవ్వడం చాలా అవసరం..

## పాత్రికేయులకు రక్షణ కావాలి..

**- వేణు, సీనియర్ పాత్రికేయులు**



పాత్రికేయుల కృషితోనే ఎన్నో అవినీతి లీలలు వెలుగులోకి వచ్చాయి. దేశవ్యాప్తంగా ఎన్నో కుంభకోణాలను వెలికి తీసిన ఘనత పాత్రికేయులది. కానీ ఈ రోజున వార్తలు రాయాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. ఇది పోవాలి. ప్రభుత్వాలు పాత్రికేయులకు రక్షణ కల్పించాలి. లేకపోతే నిజాలు చీకటిలోనే ఉండిపోతాయి.

## పాత్రికేయుల సేవకు విలువేది..

**- డాక్టర్ వెంకన్న బాబు, సీనియర్ పాత్రికేయులు**



సమాజంలో ఉన్న సమస్యలను తీర్చేందుకు రూపాయి ఆశించ కుండా కష్టపడుతున్న వారిలో ముందుండేది పాత్రికేయులు. అలాంటి పాత్రికేయులపై దాడులకు పాల్పడితే నిజాలు ఎలా బయటకు వస్తాయి. పాత్రికేయుల మీద దాడులు ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలి. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి. ఎంతో సామాజిక సేవతో అహర్నిశలు శ్రమిస్తూ అందరి అభివృద్ధికి పాటుపడుతున్న మీడియాని లక్ష్యంగా చేసుకుని కొందరు బెదిరింపులకు దాడులకు దిగడం సరికాదని ఈ వ్యవస్థ పోవాలని కఠిన చట్టాలు రావాల్సిన అవసరం ఉందని వెంకన్న బాబు సూచించారు..

## మా స్వేచ్ఛను మాకు ఇవ్వండి..

**- నరసింహారెడ్డి, టియుజెఎఫ్ ప్రధాన కార్యదర్శి**



పాత్రికేయులుగా సమాజంలో ఉన్న మంచి చెడును వెలికి తీసే బాధ్యత మాపై ఉంటుందని, అందుకు తగిన స్వేచ్ఛ కూడా ప్రజా స్వామ్యం తమకు ఇచ్చిందని టీయూజెఎఫ్ ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి అన్నారు. కానీ పాలకులు మా స్వేచ్ఛ ను హరించడం సరికాదని పేర్కొన్నారు. మేము స్వేచ్ఛగా వార్తలు రాసుకుని అవకాశాన్ని ప్రభుత్వాలు తమకు కల్పించాలని కోరారు..

## ప్రత్యేక చట్టాలు కావాలి..

**- రాఘవేందర్ గౌడ్, టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు**



పాత్రికేయులపై దాడులు క్రమంగా పెరుగుతున్నాయని, వీటిని అరికట్టేందుకు ప్రత్యేక చట్టాలను తీసుకురావాలని టీ డబ్ల్యూ జె ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా నాయకుల ఉన్నతి కోసం పాత్రికేయులు పనిచేస్తున్నారని, ప్రజల సమస్యలు నిత్యం తెలుసుకొని వాటిని పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారని గుర్తు చేశారు. పాత్రికేయులకు న్యాయం చేసే దిశగా నాయకులు చర్యలు చేపట్టాలని ఆయన సభాముఖంగా కోరారు.

# మీడియాలో గుత్తాధిపత్యం

**● సిపిఎం సీనియర్ నేత ఎన్.రాజు**

**● ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛ రౌండ్ టేబుల్ సమావేశంలో వెల్లడి**




పత్రికలు, టివి ఛానెళ్లు, ప్రసార మాధ్యమాలు, సామాజిక మాధ్యమాలు ఇలా సాంప్రదాయ మీడియా మొదలుకొని అత్యాధునిక ఇంటర్నెట్ వేదికల వరకూ మీడియాలో ప్రముఖ పారిశ్రామికవేత్తల నేతృత్వంలో కొందరీ గుత్తాధిపత్యం నడిపిస్తోందనీ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ సిపిఎం పార్టీ సీనియర్ నేత ఎన్ రాజు అభిప్రాయం వ్యక్తం చేశారు. షాద్ నగర్ డివిజన్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛ అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన తన అభిప్రాయాన్ని తెలిపారు. మీడియాలోని పేరెన్నికగన్న సంస్థలను ఒక్కటొక్కటిగా ప్రముఖ ఆర్థిక వేత్తల వశమవుతున్నాయనీ విలీనాలు, భాగస్వామ్య ఒప్పందాలు పెద్ద ఎత్తున జరిగిపోతున్నాయనీ దేశంలో పోటీతత్వాన్ని ప్రోత్సహించేందుకు, పోటీపై ప్రభావం చూపే కార్యకలాపాలను నియంత్రించేందుకు 2003లో ఏర్పడిన కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఇవేవీ పట్టనట్టు చేష్టలుడిగి చూస్తోందని, అందుకే కేంద్రంలో ప్రధాని మోడీ సహకారంతో విలీనాలు, ఒప్పందాలకు అడ్డూ అదుపూ లేకుండా సాగుతున్నాయని ఎన్ రాజు వాపోయారు. ఈ దౌర్భాగ్యం ఇప్పుడు మీడియా రంగంలో నూ వేళ్లూనుకుందనీ రాజు తెలపడంతో అక్కడే ఉన్న బిజెపి నాయ కులు సుధాకర్ అప్ప తీవ్రంగా రాజు వ్యాఖ్యలను వ్యతిరేకించారు. మీడియాను మోడీ ఎంతో గౌరవిస్తారని ఇలాంటి పనులు కేంద్రానికి అవసరం లేదని సుధాకర్ అప్ప రాజు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య కాసేపు వాగ్వివాదం చోటుచేసుధ సీనియర్ జర్నలిస్టు ఏపీ ఇరువురికి నచ్చ చెప్పారు. అనంతరం రాజు మీడియా దాడులు బెదిరింపులపై మాట్లాడుతూ.. రాజకీయ పార్టీల చేతుల్లో కొన్ని మీడియా సంస్థలు బంధీగా మారడంతో ఇలాంటి పరిస్థితులు తలెత్తుతున్నాయని వాపోయారు. వాస్తవాలను వక్రీకరించడం, ఆదిపత్యం చెలాయించడం లాంటి దాష్టికాలకు పాల్పడుతుండడంతో మీడియా స్వేచ్ఛ గాలిలో కలిసిపోతుందని ఆయన అభిప్రాయపడ్డారు..

## మీడియా సహకారంతోనే నిలిచాం..

**● పెంటన్నోళ్ల నరసింహ మాదిగ, ఎమ్మార్పీఎస్ నేత**

**● ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛ రౌండ్ టేబుల్ సమావేశం**



ఎమ్మార్పీఎస్ వర్గీకరణ కోసం దశాబ్దాల కాలంగా పోరాటం చేసింది. ఈ పోరాటంలో మా వెన్నంటి నిలిచింది పాత్రికేయులే. వారి సహకారంతోనే ఈరోజు హక్కుల సాధన దాకా వచ్చాం. ప్రతి ఒక్కరి ఎదుగుదలకు వారధిగా నిలిచేది పత్రికా వ్యవస్థలే. అలాంటి వారిపై ఇలాంటి దాడులు, అవాంఛనీయ సంఘటనలు దురదృష్టకరం. దీనిని ప్రతి ఒక్కరం ముకుమ్మడిగా తిప్పి కొట్టాలి. ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలి. ప్రతిపక్షం బలంగా ఉన్నా, బలహీనపడి పోయినా, అసలు ప్రతిపక్షం లేకపోయినా ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర నిర్వహించేది మీడియా. ప్రజా సమస్యల మీద గొంతెత్తే విషయంలో ప్రతిపక్షాలు, మీడియా రెండిటి బాధ్యత, పాత్ర ఒక్కటే. మామూలుగా ప్రభుత్వ వ్యవహార శైలిని మీడియా విమర్శనాత్మకంగా చూస్తుంది. తప్పొప్పులను బేరీజు వేస్తుంది. ప్రభుత్వాలు సరైన బాటలో నడిచే విధంగా సలహాలు, సూచనలు ఇస్తుంది. ఇలాంటి మీడియాపై గురుతరమైన బాధ్యత ఉందని మీడియా స్వేచ్ఛను కాలరాస్తే ఎంఆర్పిఎస్ ఊరుకోదని నరసింహ మాది హెచ్చరించారు.

## జర్నలిస్టులు జాగ్రత్త పడాలి..: సత్యనారాయణ, మెయిన్ స్ట్రీం మీడియా అధ్యక్షుడు



జర్నలిస్టుల మీద జరిగే దాడిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు. అలాంటి వారిపై పోరాటం తప్పదు. అయితే చానల్ మీద దాడి వ్యవహారంలో తప్పుడు కథనాలు ప్రచురించడం ద్వారానే ఇదంతా జరిగినట్లు తెలుస్తుంది. అలాంటివి జరగకుండా ఛానల్ జాగ్రత్తగా ఉండాలి. పాత్రికేయులు కూడా ఒక వార్తను రాసేటప్పుడు జాగ్రత్తగా సంయవనం పాటించాలి. మీడియాలో వాస్తవాలు రాస్తే తనపై ఐదు కేసులు పెట్టారని, ఇప్పుడు టిఆర్ఎస్ ప్రభుత్వం పోయాక కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా కూడా లాభం లేదని తనపై కేసులు అలాగే ఉన్నాయని దీనిని ఎవరు పట్టించుకోవడంలేదని అందరూ మీడియాను వాడుకునే వారే తప్ప తమకు న్యాయం చేసేవారు ఒకరు కూడా లేరని సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలు ఏవైనా నాయకులు ఎవరైనా గెలిచాక మీడియాను పట్టించుకోవడంలేదని సత్యనారాయణ ఆందోళన వ్యక్తం చేశారు..

## సమాచార సేవ చేస్తుంటే దాడులు, బెదిరింపులా.. : ప్రశాంత్ ముదిరాజ్, బిజెపి యువనేత



ప్రభుత్వాల కింద, ప్రైవేటుగా సేవలు అందించే ప్రతి ఒక్కరు తమ సేవకు తగిన వేతనాన్ని తీసుకుంటారు. కానీ ఇలాంటి వేతనాలు ఆశించకుండా ప్రజా సేవ చేస్తున్న పాత్రికేయులకు మనమిచ్చే కానుక దాడులా.. ఇది అత్యంత హేయనీయం. ఈ సమాజంలో సెలవులు లేకుండా పనిచేసేది ఇద్దరే ఇద్దరు ఒకరు పోలీసులు.. మరొకరు పాత్రికేయులు.. అలాంటి పాత్రికేయులపై దాడులు చేస్తూ ప్రశ్నించే గొంతులను నొక్కేయాలని చూస్తే సహించేది లేదు..

## దాడులు సంస్కారం కాదు.. : పురుషోత్తం రెడ్డి, కాంగ్రెస్ నేత



మీడియా నాయకుల ఆలోచనలను ప్రజలకు, ప్రజల ఆలోచనలను నాయకులకు చెప్పే ఒక వారధి. పత్రిక అనేది లేకపోతే ఈ ప్రపంచం చాలా కోల్పోతుంది. అలాంటి పత్రిక వ్యవస్థ పై భౌతిక దాడులు మంచి పద్ధతి కాదు. పత్రికలు తప్పు రాశాయి అనుకుంటే ఖండన ఇచ్చుకునే అవకాశం కూడా ఉంది. చట్టపరంగా కూడా చర్యలు తీసుకునే ఆస్కారం ఉంది. అలాంటప్పుడు ఈ దాడులు అవసరమా.

## మీడియాపై దాడి చేయడం అంటే రాజ్యాంగ హక్కులపై దాడి

**● మీడియా వెనకడిగిస్తే ప్రజాస్వామ్యానికి ముప్పు**

**● గుండాలకు కలం పవర్ ఏంటో చూపించాలి**

**● మీడియాపై దాడులకు ప్రోత్సహిస్తున్న పార్టీలకు మీడియా బుద్ధి చెప్పాలి**

**● మంచిని పెంచాలి ప్రజలకు పంచాలి**

**● రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ బిఎస్పీ నేత దొడ్డి శ్రీనివాస్**




మీడియాపై దాడులను బహుజన్ సమాజ్ పార్టీ ఖండిస్తూ మీడియాకు ఎప్పుడు సపోర్ట్ గా ఉంటుందని బహుజన్ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ అడ్వకేట్ దొడ్డి శ్రీనివాస్ మీడియాను ఉద్దేశించి మాట్లాడారు, మీడియాపై దాడి చేయడం అంటే వాక్ స్వాతంత్రం పై దాడి చేయడం లాంటిదని, వాక్ స్వాతంత్రం పై దాడి చేయడం లాంటిదంటే రాజ్యాంగం పై దాడినని, రాజ్యాంగము మేనిఫెస్టో గా పెట్టుకున్న పార్టీగా బీఎస్పీ మీడియాపై దాడిని ఖండిస్తుందన్నారు, మీడియా వెనుకడుగు వేస్తే ప్రజాస్వామికి ముప్పు వాటిల్లుతుందని, మీడియాపై దాడి చేసే గుండాలకు , ఆ గుండాలను ప్రోత్సహించే పార్టీలకు, కలం పవర్ ఏంటో మీడియా పవర్ ఏంటో సూచించాలని తెలిపారు, మంచిని పెంచాలి ప్రజలకు పంచాలి అప్పుడే ప్రజాస్వామ్యం పరిరక్షించినట్లు అవుతుందని ఆయన తెలిపారు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నుండి బీఎస్పీకి ఆహ్వానం అందిన, పార్టీ సమావేశాల దృష్ట్యా ఆ కార్యక్రమానికి రాలేకపోయామని, అయినా కూడా బీఎస్పీ పార్టీ మీడియాకు అండగా ఉంటుందని తెలిపారు.

## జరిగింది తప్పే..కానీ..

**● రాజా వరప్రసాద్, బిఆర్ఎస్ సహకార యూనియన్ మాజీ చైర్మన్**



జర్నలిస్టులపై దాడులు.. దాడులు చేస్తున్నాం అని బెదిరించడం కరెక్ట్ కాదు. దాని నేను కూడా ఖండిస్తాను. కానీ జర్నలిస్టులు కూడా ఒకప్పటి విలువలు పాటిస్తున్నారా.. అన్నది ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలి. వ్యక్తిగత స్వేచ్ఛ అవసరమే.. కానీ ఏదైనా సంఘటన జరిగినప్పుడు చట్టాల కంటే ముందు, న్యాయస్థానాల కంటే ముందు మీరే నేరాలను నిర్ధారించి, మీరే శిక్షలు విధించే రీతిలో స్పందించడం సరికాదు. పూర్తి ఆధారాలతో వార్తలు ఇస్తే ఎవరు మాట్లాడరు. తప్పుడు వార్తల వల్లనే నాయకులకు, పాత్రికేయులకు మధ్య ఇలాంటి వివాదాలు చోటు చేసుకుంటున్నాయని నా అభిప్రాయం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రజాశక్తి లాంటి పత్రికలు పేరు మార్చుకొని నవతెలంగాణ పెట్టుకున్నయని ఆంధ్రజ్యోతి పత్రిక మాత్రం పేరు మార్చుకోలేదని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. వ్యక్తులపై తప్పుడు రాతలు రాయకూడదని రాజవరప్రసాద్ మాట్లాడగా దానిని జర్నలిస్ట్ కేపీ ఖండించారు.

## కూకట్పల్లిలో గురు పౌర్ణిమ వేడుకల సందర్భంగా పూజలు చేసిన ఎమ్మెల్యే కృష్ణారావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ సమీపంలోని సాయిబాబా గుడిలో గురు పౌర్ణిమ వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణం లో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కో ఆర్డినేటర్ సతీష్ అరోరా తదితరులు హాజరయ్యారు.





## 63 మందిని చంపారు..

**- పినపాక ప్రభాకర్, కార్మిక సంఘం నాయకుడు**

దేశవ్యాప్తంగా నాకున్న సమాచారం ప్రకారం 63 మంది పాత్రికేయులు హత్యకు గురయ్యారు.షాద్ నగర్ లో మీడియా ప్రతినిధులపై అక్రమంగా కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. మీడియాపై జరుగుతున్న దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలి. ఇటీవలే యాంకర్, పాత్రికేయురాలు స్వేచ్ఛ అనుమానాస్పద స్థితిలో ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరం. ఆమెకు సంతాప సూచకంగా ఒక నిమిషం మౌనం పాటిద్దాం..

## పాత్రికేయులకు అండగా ఉంటాం..

**- జయ శ్రీకాంత్, చౌదరిగుడా మండల అధ్యక్షురాలు**



ఏ నాయకుడు ఉన్నత స్థాయికి ఎదగాలన్నా పాత్రికేయుల సహకారం ఎంతో అవసరం. వారు ఇబ్బందులలో ఉన్నప్పుడు ఆదుకోవాల్సిన అవసరం ప్రజాప్రతినిధుల మీద ఉంది. నిజాలను నిర్భయంగా చెప్పినందుకు దాడులు చేయడం సరైన విధానం కాదు. వాళ్లు గొప్ప వార్తలు రాసినప్పుడు మనము సత్కారాలు చేయడం లేదు.. అలాంటప్పుడు తప్పును ఎత్తి చూపినప్పుడు ఎందుకు ప్రశ్నించాలి. వీలైతే చేసిన తప్పును సరిదిద్దుకోవాలి. పాత్రికేయులను టార్గెట్ చేయడం సరైన విధానం కాదు. ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలను ఆమె రౌండ్ టేబుల్ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు.

## మీడియాతోనే వెలుగు..

**- బీసీ సేన షాద్ నగర్ పట్టణ అధ్యక్షురాలు**



మీడియా మిత్రులు ప్రజా జీవితంలో ఉన్న వారిని వెలుగులోకి తెచ్చే మకుటం లేని మహారాజులు. పార్టీలకు, సంఘాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి తమ సహకారాన్ని అందిస్తుంటారు. అలాంటి వారికి అన్ని విధాలుగా అండగా ఉండడం ప్రస్తుత తరుణంలో ఎంతో అవసరం. మా మహిళా సంఘాల తరపున మీడియా ప్రతినిధులపై, చానళ్లపై దాడులను ఖండిస్తున్నాం. మీడియా ప్రతినిధులు మకుటం లేని మహారాజులని ఆమె సంబోధించారు..

## కూకట్పల్లి చిత్తరమ్మ బోనాల చెక్కును అందజేసిన ఎమ్మెల్సీ విజయశాంతి...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి లోని శ్రీ చిత్తారమ్మ తల్లి ఆలయానికి బోనాల పండుగ ఖర్చుల నిమిత్తం చెక్కును రామాలయం రినోవేషన్ కమిటి సభ్యులు మాధవరం శ్రీనివాస్ రావు,మేకల సుదర్శన్ ప్రభుత్వం తరుపున ఎమ్మెల్సీ విజయశాంతి బండి రమేష్ చేతుల మీదుగా అందుకున్నారు.

# ఇందిర మహిళ శక్తి సంబరాలు

- కోటి మంది మహిళలకు కోటీశ్వరులను చేయాలని దృక్పథంతో ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది
- మహిళలకు మహిళా సంఘాల ద్వారా బ్యాంకు శ్రీనిధి సామాజిక నిధుల ద్వారా రుణాలు
- మహిళా సంఘాల సభ్యులందరూ బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలి
- కొత్త సంఘాలు ఏర్పాటుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది
- డి ఆర్ డి ఎ అదనపు ప్రాజెక్టు అధికారి నర్సింలు





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 10 తెలుగు వెలుగు:**వికారాబాద్ జిల్లా మండల కేంద్రంలోని గురువారం నారాయణపూర్ గ్రామంలో రైతు వేదికలో మహిళల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ అదనపు ప్రాజెక్ట్ అధికారి నర్సింలు పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ మహిళ సంఘాల సభ్యులందరూ బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సంఘాలలో లేని సభ్యులు దివ్యాంగులు , వృద్ధులు సంఘాల్లో చేరాలి అన్నారు 15 సంవత్సరాల బాల బాలికల తో గ్రూపులు చేయాలని మహిళా సంఘాలు బ్యాంకు ద్వారా శ్రీనిధి సామాజిక నిధుల ద్వారా రుణాలు తీసుకొని జీవనోపాదులు ను మెరుగుపరచుకోవాలని సూచించారు. బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలకు ప్రభుత్వం నుండి తిరిగి సక్రమంగా చెల్లించినా సంఘాలకు వడ్డీ వాపస్ రావడం జరుగుతుంది . ఇప్పటివరకు సంఘాల ఖాతాలో వడ్డీ వాపస్ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వం జీవనోపాధి కార్యక్రమాలు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుంది. మహిళలకు క్యాంటీన్ పెట్రోల్ పంపులు బస్సులు చిరు వ్యాపారాల కు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కోటి మంది మహిళలకు కోటీశ్వరులను చేయాలనే ప్రభుత్వం లక్ష్యంగా దృష్టిలో పెట్టుకొని మహిళ సంఘాలను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. మహిళా సంఘాల సభ్యులు వ్యాపార ఆదాయం వైపు తీసుకుని వెళ్లడం జరుగుతుందన్నారు పెరటి కోళ్ల పెంపకం చిన్న, చిన్ని చిన్ని వ్యాపారాలు ఆర్థికంగా ఎదగాలని దృక్పథంతో ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు కె.భారతమ్మ డిపిఎం కొమరయ్య, ఏపిఎం లక్ష్మయ్య,సీసీ కల్పన వివో ఏలు ఇబ్రహీం, పుష్పమ్మ సుజాత,లక్ష్మి మమత ఆయా గ్రామాల సంఘాల అధ్యక్షులు మహిళా సంఘాలు పాల్గొన్నారు.

## పవిత్రమైన గీతవృత్తికి కళంకం తెచ్చే నకిలీ కల్తీ కళ్ళు వ్యాపారుల పనిపట్టాలి...

- బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉద్యమ నేత మాచర్ల భద్రయ్య...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** గీత కార్మికుల ముసుగులో నకిలీలు కళ్ళు దందాలకు పాల్పడుతూ కల్తీకల్లు వినియోగదారులకు అంటగడుతూ కోట్ల రూపాయలు అక్రమంగా దోచుకుంటున్నారనీ టిఆర్ఎస్ పార్టీ సే లింగంపల్లి సీనియర్ నాయకులు ఉద్యమ నేత మాచర్ల భద్రయ్య ఆందోళన వ్యక్తం చేశారు. శే లింగంపల్లిలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలకు కల్తీ కల్లు విక్రయిస్తూ జీవితాలతో ఆడుకుంటున్నారు. ప్రమాదకరమైన క్లోరల్ హైడ్రేటు , డైజోఫాం ,సిట్రస్ యాసిడ్ లాంటి రసాయనాలను నగర శివారు పారిశ్రామిక వాడలలోని కొన్ని పరిశ్రమల నుంచి చాటుగా కొనుగోలు చేసి కల్తీ కల్లు తయారీకి ఉపయోగిస్తున్నారు. ఈ దందాలు తెలిసి కూడా సంబంధిత అధికారులు లంచాలకు మరిగి ఈ కల్తీ వ్యాపారాన్ని నిర్మూలించకపోవడంతో ఎన్నో కుటుంబాలు అనారోగ్యాలు బారిన పడి ఆర్థికంగా చితికి పోతున్నాయి. ఇప్పటికైనా నకిలీ గీత కార్మికుల ఆగడాలను అరికట్టకపోతే మునుముందు మరెన్నో ఘోరాలను చూడాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నా ము. ముఖ్యంగా ఎక్సైజ్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ నకిలీ గీత కార్మికులకు తాటి చెట్టు ఎక్కి కల్లు తీసే పరీక్షలు పెట్టి అనర్హుల కల్లు దుకాణం లైసెన్సులను రద్దు చేయాలని మాచర్ల భద్రయ్య డిమాండ్ చేశారు. అర్హులైన గీత కార్మికులను గుర్తించి వారికి దుకాణం లైసెన్సులు మంజూరు చేయాలన్నారు. మాయదారి కల్లు మాఫియా నిర్వహిస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం అని చెప్పారు. పవిత్రమైన గీత వృత్తికి కళంకం తీసుకొస్తున్న వారి ఆటలు సాగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ అడ్డగా కల్లు మాఫియా నిర్వహిస్తూ ప్రమాదకరమైన రసాయనాలను మన తెలుగు రాష్ట్రాల్లో నే కాకుండా మహారాష్ట్ర ,మధ్యప్రదేశ్ , రాజస్థాన్ మరికొన్ని రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నారనీ అన్నారు. ఇలాంటి దుర్మార్గమైన వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిని పోలీసులు అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని భద్రయ్య డిమాండ్ చేశారు.

## విజయవంతమైన ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరం




**తెలుగువెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** మండల కేంద్రం అశ్వారావుపేటలో గురువారం నిర్వహించిన ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరం విజయవంతం అయింది. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి సహకారంతో అశ్వారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో ఉచిత హెల్త్ క్యాంప్‌తో పాటు క్యాన్సర్ ముందు జాగ్రత్త పరీక్ష శిబిరం నిర్వహించారు. దాదాపు 200ల మంది రోగులు హాజరు కాగా వారికి మ్యామోగ్రఫీ, ప్యాపు స్మియర్, ఛాతీ ఎక్స్‌రే, ఇసిజి, ర్యాండమ్ బ్లడ్ షుగర్, బిపి ఓరల్ పరీక్షలు, క్లినికల్ ఎగ్జామినేషన్ తదితర వైద్య సేవలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందితో పాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాల: టిడిపి నాయకులు కట్రం స్వామిదొర



**తెలుగువెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** జ్వరాలతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కట్రం స్వామిదొర పేర్కొన్నారు. గురువారం మండలంలోని కావిడగుండ్ల గ్రామానికి చెందిన పలువురు విషజ్వరాలతో బాధపడుతూ ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న క్రమంలో వారిని స్వామిదొర పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. అదే విధంగా పంచాయతీ కార్యదర్శితో ఫోన్‌లో మాట్లాడి గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, సురక్షిత మంచినీటిని సరఫరా చేయాలని కోరారు.

## గురు పౌర్ణమి మహోత్సవంలో పాల్గొన్న జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** భరత్ నగర్ కాలనీ లోని శ్రీ సాయి అయ్యప్ప దేవస్థానం కమిటీ సభ్యులు వ్రె నాగరాజు ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ గురు పౌర్ణమి సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ ,భోగాది వెంకటేశ్వరరావు, పోలె బోయిన శ్రీనివాస్ ,అడబాల షణ్ముఖ ,పులగం సుబ్బు , మరియు దేవస్థానం కమిటీ సభ్యులు రామోహన్ రావు, అనిల్, రాంప్రసాద్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చిత్తరమ్మ ఆవరణలో ఘనంగా శ్రీ షిరిడి సాయినాద మందిరం 28వ వార్షికోత్సవం...

- ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ ఈటల రాజేందర్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్‌పల్లి వివేకానంద నగర్‌లోని శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవస్థాన శ్రీ షిరిడి సాయినాద మందిరం 28వ వార్షికోత్సవం ఆషాఢ మాస గురు పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆహ్వానం మేరకు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ కి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనాలతో ఆశీర్వదించి ఘనంగా సత్కరించారు.అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ శ్రీ షిరిడి సాయినాథుడు విశ్వాసం, సహనం, సేవ అనే మూడు మూల్యాలతో సమాజానికి మార్గదర్శకుడిగా నిలుస్తున్నారు. గురు పౌర్ణమి రోజు గురువుల పట్ల కృతజ్ఞతలు తెలియజేసే పవిత్ర దినంగా భక్తి, ఆధ్యాత్మికత కలగలిసేలా ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు కార్యకర్తలు,ప్రముకులు, సాయి బాబ భక్తులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఎంతో వైభవంగా నిర్వహించారు.



## ఉపాధ్యాయులు పాఠశాలల మధ్య మంచి అనుబంధం పెంచేదే తల్లిదండ్రుల సమావేశం



**పత్తికొండ జూలై 10:-** పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వారికి చదువు బోధించే ఉపాధ్యాయులు పాఠశాల మధ్య ఈ తల్లితండ్రుల సమావేశం మంచి అనుబంధాన్ని ఏర్పాటు చేస్తుందని పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్ అన్నారు గురువారం కర్నూలు జిల్లా పత్తికొండ కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఘనంగా మెగా పేరెంట్స్ డే కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్డీవో భారత్ నాయక్ పాఠశాల విద్య ఉపాధ్యాయుల, తల్లితండ్రుల మనోభావాలు ఎలా బలపడతాయి అనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను బాగా చదివి పరీక్షల్లో మంచిగా రానించి అటు పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు విద్యార్థులు మంచి పేరు తీసుకొచ్చిన నాడే ఈ బంధానికి సార్ధకత ఉంటుందని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఫోటో సెషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## అన్ని దానాల్లో అన్న దానం మిన్న: అధ్యక్షుడు లయన్

**● పి. శ్యామ్ రీజనల్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్**



**రాయచోటి జులై 10** అన్ని దానాల్లో అన్న దానం మిన్న అని లైన్స్ క్లబ్ ఆఫ్ టౌన్ రాయచోటిఅధ్యక్షుడు లయన్ పి. శ్యామ్ రీజనల్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్ అన్నారు గురువారం రాయచోటి వాస్తవ్యులు ఊటుకూరి కిరణ్ కుమార్ కుమార్తె మనస్వి మొదటి పుట్టినరోజు సందర్భంగా ఆయన ఆర్థిక సహాయంతో భవిత కేంద్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షుడు లయన్ పి శ్యామ్ తెలిపారు.అనంతరం దాత ఊటుకూరి కిరణ్ కుమార్ మాట్లాడుతూ నా కుమార్తె మనస్వి మొదటి పుట్టినరోజు సందర్భంగా నా వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈ రోజు లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో భవిత కేంద్రం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజినల్ చైర్మన్ లయన్ షేక్ మహమ్మద్,మాజీ అధ్యక్షుడు లయన్ పి.శివారెడ్డి,కోశాధికారి లయన్ కె.మనోహర్ రాజు,లయన్ షంషీర్ వలి,భవిత కేంద్రం సిబ్బంది జనార్ధన్,త్రిలోక్, తదితరులు పాల్గొన్నారు

## శ్రీనివాసుడి సన్నిధిలో మాజీ ఎంఎల్ఏలు శ్రీకాంత్ రెడ్డి, మోహన్ రెడ్డిలు



**రాయచోటి జులై 10:-** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని గురువారం మాజీ ఎంఎల్ఏలు శ్రీకాంత్ రెడ్డి, మోహన్ రెడ్డి లు కుటుంభ సభ్యులతో కలసి దర్శించుకున్నారు.శ్రీ వెంకటేశ్వర స్వామి కరుణా కటాక్షాలతో వర్షాలు సంవృద్దిగా కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా, సంతోషంగా జీవించాలని వారు ఆకాంక్షించారు. **గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన శ్రీకాంత్ రెడ్డి** అజ్ఞానమనే చీకటిని తొలగించే శక్తే గురువుని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. వేదాలు, ఉపనిషత్తులు, అష్టాదశ పురాణాలు, బ్రహ్మ సూత్రాలు, మహాభారతం, భాగవతం లను మానవాళికి అందించిన మహోన్నుతుడు జ్ఞాన బ్రహ్మ వ్యాస మహర్షి జన్మదినమే గురు పౌర్ణిమ అని అన్నారు. తపః సంపన్నులైనటువంటి గురువులను పూజించి జ్ఞానాన్ని పొందే ఆచారానికి గురు పౌర్ణమి భూమికగా నిలుస్తోందన్నారు. మన సంస్కృతి , సంప్రదాయాలలో గురువుకు అగ్రతాంబూలం ఉందన్నారు.సమాజ ఉన్నతికి నిత్యం త్యాగం చేసే గురువులకు వందనాలు తెలియచేస్తూ, నియోజక వర్గ ప్రజలకు శ్రీకాంత్ రెడ్డి గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తా..

**● రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**రామాపురం జులై 10:-** గురువారం మండలంలోని హసనపురం పంచాయతీ కొండవాండ్ల పల్లి లో మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, లక్ష్మీ ప్రసాద్ రెడ్డి లు పర్యటించారు .ఈ సందర్భంగా వారు గ్రామంలో సమస్యలపై ఆరా తీశారు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వెంటనే పరిష్కారానికి కృషి చేస్తారని హామీ ఇచ్చారు. అనంతరం నాగిరెడ్డి వెంకటరామిరెడ్డి ఇచ్చిన విందులో పాల్గొన్నారు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రమేష్ రెడ్డి మాజీ జడ్పీటీసీ సభ్యుడు నాగ సుబ్బారెడ్డి సహదేవరెడ్డి సురేందర్ రెడ్డి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## గౌతమ బుద్ధుని విగ్రహం తలనరికిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి

**బిఎస్ పి జిల్లా అధ్యక్షుడు యుగంధర్ అబ్బవరం**



**రాయచోటి జూలై 10:-** తధాగతుడు గౌతమ బుద్ధుని తల నరికిన ఉన్మాద దుర్ఘటనపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసి,కుల వివక్షతో బౌద్ధుని అవమానించి - దురుసు ప్రవర్తనతో ప్రజా సంఘ నేతల్ని, భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ గారిని గాయపరచిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ.. నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని నేడు బిఎస్పి జిల్లా పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశంలో బిఎస్పి జిల్లా అధ్యక్షులు యుగంధర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం అంకి శెట్టిపల్లి గ్రామంలో ఉన్న బుద్ధుని కొండపై ఇటీవల గౌతమ బుద్ధుని విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఉన్మాద ఉద్ఘటనపై సకాలంలో మదనపల్లె తాలూకా సిఐ కళా వెంకటరమణ నిర్వాహకుల ఫిర్యాదు స్వీకరించకుండా కేసును నీరుగాచేందుకు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో బుద్ధ అంబేద్కర్ సమాజ్ ఫౌండర్ పిటీఎం శివప్రసాద్ మరియు బౌద్ధులు శాంతియుతంగా దమ్మ దీక్ష చేస్తుండడంతో అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అప్రజాస్వామికంగా వ్యవహరించి బుద్ధుని తల నరికి, తల - మొండెం వేరు చేసిన మతోన్మాదుల్ని గుర్తించి, అరెస్టు చేయడం పక్కన పెట్టి, శాంతియుతంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు దీక్ష చేస్తున్న వారిని అరెస్టు చేయడానికి పెద్ద సంఖ్యలో పోలీసులను పంపించడాన్నీ వీరు తప్పు పట్టారు . దీక్షకు నాయకత్వం వహించిన బౌద్ధ ఉపాసకులు పీటీయం శివప్రసాద్ ను వెంటనే అరెస్టు చేసి, దీక్ష శిభిరం ధ్వంసం చెయ్యమని ఆదేశాలు ఇవ్వడం దీంతో రెచ్చిపోయిన పోలీసులు శివప్రసాద్ గారిని రిక్వెస్ట్ మీద వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు పిలిపించి, సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకూ ఎస్పై ఛాంబర్ లో నిర్బంధించి శివప్రసాద్ పట్ల దురుసుగా ప్రవర్తించగా ఆయన అస్వస్థతకు లోనైనా కూడా కనికరం కూడా లేకుండా వారిపై ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాలతో పోలీసులు అక్రమ కేసులు నమోదు చేయడం అప్రజాస్వామీక చర్య అని వీరు ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రస్తుతం పిటిఎం శివప్రసాద్ కు కోలార్ ఆసుపత్రి నందు అత్యవసర విభాగంలో గుండెకు శస్త్ర చికిత్స అందిస్తున్నారు. శివ ప్రసాద్ అనారోగ్య సమస్యకు పోలీసు డిపార్ట్మెంట్ నైతిక బాధ్యత వహించి ఉద్యమకారులపై అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయాలని వీరు కోరారు. గౌతమ బుద్ధుని శిరస్సును ఖండించిన దుర్మార్గులను వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలని లేని పక్షంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని వీరు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి జిల్లా కార్యదర్శి వై వెంకటరమణ, జిల్లా అడ్వైజర్ పాల్గొన్నారు.

## కలిసికట్టుగా పనిచేసినప్పుడు మాత్రమే పిల్లలు పూర్తి సామర్థ్యాన్ని చేరుకోగలరు

**- పేరెంట్స్-టీచర్స్ 2.0 సమావేశంలో విద్యార్థుల భవిష్యత్తుకు పోలీసు అధికారుల సందేశం**



**రాయచోటి, జులై 10:-** రాష్ట్రవ్యాప్తంగా ఏపీ ప్రభుత్వం పాఠశాలల్లో పేరెంట్స్-టీచర్స్ 2.0 సమావేశాలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు, అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పాఠశాలల్లో జరిగిన పేరెంట్స్-టీచర్స్ 2.0 సమావేశంలో పోలీసు అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన పేరెంట్స్-టీచర్స్ సమావేశానికి జిల్లాలోని పోలీసు అధికారులు హాజరై, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి విలువైన సందేశాన్ని అందించారు. ఈ సమావేశం విద్యార్థుల శ్రేయస్సు, భద్రతకు సంబంధించి పలు కీలక అంశాలపై దృష్టి సారించింది. పోలీసు అధికారులు తమ ప్రసంగంలో ముఖ్యంగా సైబర్ భద్రత మరియు మాదకద్రవ్యాల నివారణ ప్రాధాన్యతను వివరించారు. నేటి డిజిటల్ యుగంలో పిల్లలు ఇంటర్నెట్ ద్వారా అనేక ప్రయోజనాలు పొందుతున్నప్పటికీ, సైబర్ బెదిరింపులు, ఆన్‌లైన్ మోసాలు, వ్యక్తిగత సమాచార చోరీ వంటి ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రహదారి భద్రత గురించి తెలియజేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఆన్‌లైన్ కార్యకలాపాలను పర్యవేక్షించాలని, సురక్షితమైన ఇంటర్నెట్ వినియోగంపై వారికి అవగాహన కల్పించాలని కోరారు. అలాగే, మాదకద్రవ్యాల దుర్వినియోగం యువత భవిష్యత్తును ఎలా నాశనం చేస్తుందో వివరించారు. పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పిల్లలు చెడు అలవాట్లకు దూరంగా ఉండటానికి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు సంయుక్తంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు తమ సందేహాలను, సమస్యలను ధైర్యంగా పంచుకునే వాతావరణాన్ని ఇంట్లోనూ, పాఠశాలలోనూ కల్పించాలని సూచించారు. ముఖ్యంగా పిల్లలకు గుడ్ అండ్ బ్యాడ్ టచ్ గురించి తెలియజేయాలన్నారు.జిల్లా పోలీసు అధికారులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థుల విద్యాభివృద్ధి, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలపై చర్చించారు. పోలీసుల సందేశం ద్వారా విద్యార్థుల భవిష్యత్తును సురక్షితంగా, ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి పనిచేయాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు.

## ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలే లక్ష్యంగా ...

**● సిపిఐ మహాసభలు కార్యదర్శి గాలి చంద్ర**



**వేంపల్లి జులై 10:-** పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలే లక్ష్యంగా జూలై 22 నుండి 24 వరకు బద్వేల్లో జిల్లా మహాసభలు, ఆగస్టు 20 నుండి 25 వరకు ఒంగోలులో రాష్ట్ర మహాసభలు, సెప్టెంబర్ 21 నుండి 24 వరకు చండీగర్ లో జాతీయ మహాసభలు జరగబోతున్నాయని శుక్రవారం స్థానిక ఎస్టీయూ మీటింగ్ హాల్ లో జరిగిన సిపిఐ పులివెందుల ఏరియా మహాసభలలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన నల్లధనం వెలికితీత, పన్నుల తగ్గింపు, జన్ ధన్ యోజన ద్వారా మహిళల అకౌంట్లో లక్షల జమ, ఏడాదికి 2కోట్ల ఉద్యోగాల కల్పన వంటి వాగ్దానాలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమ య్యింది. పోరాడి సాధించుకున్న కార్మికచట్టాలను సమూలంగా మార్చి శ్రమజీవులను దోపిడీ చేసేందుకు ద్వారాలు తెరిచింది. వ్యవసాయాన్ని కార్పొరేట్కం పెనీలకు కట్టబెట్టేందుకు యత్నిస్తున్నది. కులగణనపై కుట్రలు చేస్తూ సామాజిక న్యాయానికి సమాధి కడుతున్నది. ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వీర్యంచేసి, ప్రైవేట్ యూనివర్సిటీల పేరుతో అమ్మకానికి పెట్టడమే కాకుండా విద్యార్థుల మెదళ్ళలో మతవిద్వేషాలను చొప్పిస్తున్నది. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుకంపెనీలకు కట్టబెట్టి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దూరం చేస్తున్నది. ఆయుష్మాన్ భారత్కు నిధులు తగ్గించి అందరికీ వైద్యం అందించకుండా యోగా పేరుతో మోసం చేస్తోంది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్, బాదుల్లా, సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు, సహాయ కార్యదర్శి బ్రహ్మం,వేంపల్లి మండల కార్యదర్శి అంజన్నప్ప, వేముల మండల కార్యదర్శి చాంద్ భాషా, విద్యార్థి సంఘ నాయకులు అరుణ్ కుమార్, వెంకట్ రెడ్డి, రూప కాంత్,ఎఐటియుసి నాయకులు మల్లేష్, ఈశ్వరయ్య, విజయ్, ముని రెడ్డి, సుబ్బారావు, అమీర్, తదితరులు పాల్గొన్నారు.

## చెత్త నిర్వహణ విధానంపై అభినందనలు

**తిరుపతి జూలై 10:-** నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెత్త నిర్వహణ ప్లాంట్లను కేంద్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి శ్రీనివాస్ బృందం గురువారం ఉదయం పరిశీలించారు. గురువారం ఉదయం కేంద్ర కార్యదర్శి తో పాటు సంయుక్త కార్యదర్శి (అమృత్ పథకం) ఇషా కాలియా, సాంకేతిక సలహాదారుడు రోహిత్ కక్కర్, రాష్ట్ర కార్యదర్శి సురేష్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య లు నగరపాలక సంస్థ అధికారులతో కలసి తూకివాకం , రామాపురం చెత్త నిర్వహణ ప్లాంట్లను పరిశీలించారు. తిరుపతి నుండి తూకివాకం వరకు మురుగునీరు సరఫరా అయ్యే భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ రేణిగుంట మార్గంలో కుంగిన ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం తూకివాకం వద్ద గల మురుగునీటి శుద్ధి కేంద్రం, తడి, పొడి చెత్త, భవన నిర్మాణ వ్యర్థాల నిర్వహణ ప్లాంట్లను పరిశీలించారు. మురుగునీరు శుద్ధి చేసి ప్రైవేట్ ఫ్యాక్టరీ లకు, పంటలకు సరఫరా చేస్తున్నామని కమిషనర్ వివరించారు. అలాగే తడి చెత్త తో ఎరువు, గ్యాస్ తయారు చేయడం, భవన నిర్మాణ వ్యర్థాల నిర్వహణ ను వివరించారు. అనంతరం రామాపురం వద్ద గల బయో మైనింగ్ ప్లాంట్ ను పరిశీలించారు. ఇక్కడ చెత్త నిర్వహణ చేయగా వచ్చిన ఎరువును పొలాలకు, ప్లాస్టిక్ వ్యర్థాలను సిమెంట్ ఫ్యాక్టరీలకు విక్రయిస్తామని తెలిపారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ నివారణ పట్ల కేంద్ర బృందం సంతృప్తి వ్యక్తం చేసి, అభినందించారు. కేంద్ర బృందం వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి , మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డీసీపీ ఖాన్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డి.ఈ.లు మధు, రమణ, తదితరులు ఉన్నారు.



# పౌర్ణమి సందర్భంగా వన దుర్గమ్మ పల్లకి సేవ





**పాపన్నపేట జులై 10:** పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గామాత సన్నిధిలో పౌర్ణమిని పురస్కరించుకొని గురువారం రాత్రి పల్లకీసేవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేకపూజాలు చేసి పల్లకీలో ఊరేగించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులతో పాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు

**- ఆటపాటలతో మహిళలు ఉత్సాహం**

**- ఐకెపి ఆధ్వర్యంలో మహిళల సంబరాలు**





**నర్సింహులపేట, జులై 10:** నర్సింహులపేట పాత గ్రామపంచాయతీ ఆవరణలో ఐకెపి ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ముఖ్యఅతిథిగా హాజరైన సీసీ బీముడు మాట్లాడుతూ.. మహిళలకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాల గురించి పలు సంఘాలకు ప్రత్యేక సమావేశం నిర్వహించి సంబరాలు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామైక్య సంఘం ప్రతినిధులు, వివో ఏ, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఫరూక్ నగర్‌లోని బిఎల్ఓ లందరికీ ఎలక్షన్ సంబంధించిన అంశాలపై ట్రైనింగ్

**● ఆర్డీవో ఎన్ ఆర్ సరిత ఆధ్వర్యంలో ట్రైనింగ్ కార్యక్రమం ● స్పెషల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి కార్యక్రమానికి హాజరు**




**ఫరూక్ నగర్, జులై 10:** నేడు ఫరూక్ నగర్ మండలంలోని బిఎల్ఓ లందరికీ ఎలక్షన్ సంబంధించిన అంశాలు వివరించుటగాను ట్రైనింగ్ తీసుకోవడం జరిగింది . ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంలో ఓటరు నమోదు సంబంధించిన అంశాలు మరియు ఓటరు జాబితాలో తప్పుల సవరణ మరియు ఓటరు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తన ఓటు మార్చుకునే దానికి అలాగే ఓటర్లు జాబితాలోని లేనివారిని గుర్తించి తొలగించుటకు సంబంధించిన వివిధ విషయాలు వాళ్లకి ట్రైనింగ్‌లో చెప్పడం జరిగింది. ఇట్టి ట్రైనింగ్‌కి షాద్ నగర్ ఆర్ డి ఓ ఎన్ఆర్ సరిత, స్పెషల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి, డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్, డిఎల్ఎంటి ఇమాన్యుల్, ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్ బాలవర్ధన్ , డిప్యూటీ తాసిల్దార్ ఆనంద్ సింగ్, రోజా, మరియు ఢిల్లీ ట్రైనర్ పోతే నరేందర్ సూపర్వైజర్లు బిఎల్ఓ మండల స్టాఫ్ మెంబెర్స్ పాల్గొన్నారు.



# జాతీయ మత్స్య కృషి వలూలా దినోత్సవ శుభాకాంక్షలు

**మహబూబాబాద్ జిల్లా జూలై 10:**గురువారం జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా మత్స్య శాఖ కార్యాలయంలో జరిగిన జాతీయ మత్స్య కృషి వలులా దినోత్సవం సందర్భంగా జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా మత్స్య శాఖ అధికారి వీరన్న జిల్లాలోని 18 మండలాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యదర్శులు మరియు మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సోదరీమణులకు జాతీయ మత్స్య రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మహబూబాబాద్ జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా చెరువులు నిండుకుండలా ఉండి చెరువులలో చేపల అభివృద్ధి రోజురోజుకు పెరుగుతూ ఈరోజు మత్స్యకారులు ఆర్థిక బాటలో నడవడం ప్రారంభమైనదని, 202 మత్స్య పరిశ్రమకు సహకార సంఘాలు ఉన్నప్పటికీ వాటి విస్తీర్ణం బట్టి చెరువులలో చేపల పెంపకం సజావుగా సాగుతూ వస్తున్నదని మత్స్యకారులు చెరువులలో చేపలు వదలడమే కాదు వాటిని పెంపకంలో కూడా మెలుకువలు తెలుసుకొని మత్స్య సంపద జిల్లాలో పెంచవలసిందిగా జిల్లా మత్స్యశాఖ అధికారి భానొత్ వీరన్న కోరారు.జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ గత




సంవత్సరం అకాల వర్షంతో జిల్లాలోని 43 చెరువులు కుంటలు తెగిపోయి తీవ్రమైన బాధలో ఉన్నటువంటి సొసైటీలకు తెలంగాణ ప్రభుత్వము ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని వారు కోరారు జిల్లాలో అకాల వర్షం కురవడం వలన మత్స్యకారుల యొక్క పనిముట్లు అన్నీ కూడా వరదలు కొట్టుకుపోయి ఈరోజు ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నటువంటి పరిస్థితి ఏర్పడింది వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు ఆర్థిక సాయం ప్రకటించాలని వారు కోరారు మత్స్యకారుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం ప్రకటించిన విధంగా పథకాలను ప్రవేశపెట్టి వారికి సాయపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వము మత్స్యకారుల కొరకు వాహనాలు చేపల వంటకాల కొరకు క్యాంటీన్లు ఫిష్ ట్రావెల్స్ నూతన చెరువుల పునరుద్ధరణ తదితర పథకాలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తెలంగాణలో ప్రవేశపెట్టాలని కోరారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్ మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని మత్స్య మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు పెద్ది సైదులు ముదిరాజ్, అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ , గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షులు మైస నాగయ్య, మహబూబాబాద్ కేంద్రంలోని మత్స్య పారిశ్రమకు సహకార సంఘ ప్రధాన కార్యదర్శి పిల్లి దశరథం, డీఎఫ్సిఎస్ ప్రమోటార్ లింగాల పిచ్చయ్య ముదిరాజ్, రాజోలు సొసైటీ అధ్యక్షులు బసనబోయిన వెంకన్న ముదిరాజ్, డి ఎఫ్ సి ఎస్ ప్రమోటార్ చిన్నబోయిన ఆంజనేయులు ముదిరాజ్ ఉప్పరగూడెం సొసైటీ అధ్యక్షులు చేన్నబోయిన ఉపేందర్ ముదిరాజ్, పిల్లి వెంకటస్వామి,మత్స్య శాఖ అధికారులు యాకుబ్, విష్ణు, సురేష్,వేణు,రాజు తదితరులు మత్స్యకారులు పాల్గొన్నారు.

---

# టిపిటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు

**● సమస్యల సేకరణ కార్యక్రమం**

**● కామన్ స్కూల్ విధానాన్ని అమలుపరచాలి**

**● జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి**

**నర్సింహులపేట, జులై 10:** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి పి టి ఎఫ్) ఆధ్వర్యంలో గురువారం రోజు నర్సింహులపేట మండలంలోని అన్ని పాఠశాలలో ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, ఉపాధ్యాయుల సమస్యలను సేకరిస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింతల విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం కులానికో గురుకులం పెట్టి సమాజంలో విద్యార్థుల మధ్య కులాల అంతరాన్ని పెంచింది ప్రజా ప్రభుత్వాన్ని చెప్పుకునే ప్రస్తుత ప్రభుత్వం కూడా గత ప్రభుత్వ విధానాలని అవలంబిస్తూ" కొత్త సీసాలో పాత సారాయి "అన్న చందంగా నియోజకవర్గానికి రెండు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తామని ఈ మధ్యనే ముఖ్యమంత్రి జరిపిన విద్యా సమీక్షలో చెప్పారని ఇంటిగ్రేటెడ్ స్కూల్ అని పేరు మాత్రమే మార్చి అందులో కులాలవారీగా విద్యార్థులను విభజించి బోధన కొనసాగించాలని భావిస్తుందని ఉందని అలా కాకుండా ఒకే తరగతిలో అన్ని సామాజిక వర్గాల విద్యార్థులకు బోధించే కామన్ స్కూల్ విధానం కావాలని టి పి టి ఎఫ్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింతల విష్ణువర్ధన్ రెడ్డి కోరారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్ ఫెడరేషన్ నర్సింహులపేట మండల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఉన్నత ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వై క్రాంతి కుమార్ మాట్లాడుతూ పి ఆర్ సి గడువు ముగిసి జులై 1 2025 నాటికి రెండు సంవత్సరాల అయిందని తక్షణమే పిఆర్సి కమిటీ నుండి నివేదిక తెప్పించుకొని 51% ఫిట్మెంట్ ప్రకటించాలని అన్నారు అదేవిధంగా అన్ని రకాల పెండింగ్ బిల్లులు మెడికల్ బిల్లులు చెల్లించడానికి ప్రతినెల 700 కోట్ల విడుదల చేస్తామని చెప్పిన ప్రజా ప్రభుత్వం ఇప్పటికి 180 కోట్లు మాత్రమే విడుదల చేసి ఇచ్చిన మాట తప్పిందని తక్షణమే మిగతా 520 కోట్లు విడుదల చేసి అన్ని రకాల పెండింగ్ పిల్లలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేయడం జరిగింది. టిపిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ . వేణుగోపాల్ , బొమ్మ శ్రీనివాస్, ఎల్ .వెంకన్న, ఏ మోహన్ తదితరులు పాల్గొన్నారు..



---

# వాస్తవాలు తెలుసుకొని మాట్లాడండి

**● ఎమ్మెల్యే మురళీ నాయక్ గురించి మాట్లాడే అర్హత మీకు లేదు. ● కేసీఆర్ కట్టుబానిసలు మీరు.**

**● మంత్రిగా మీరు ఈ జిల్లాకు చేసిందేమిటో చెప్పాలి. ● మానుకోట అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మురళీ నాయక్. ● ఇంకోసారి నోరుజారితే ఖబర్దార్. ● మీ మాటలు మహిళా లోకానికే సిగ్గుచేటు ● మీవన్నీ ఉత్తుత్తి జీవోలు ● కేటీఆర్ కోసం ఖాళీ కూర్చితో చర్చకు ఆహ్వానం ● కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు**


**మహబూబాబాద్ జిల్లా జూలై:** ఎమ్మెల్యే మురళీ నాయక్ గురించి మాట్లాడే అర్హత మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ కు లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు అన్నాడు. బుధవారం మాజీ గిరిజన సంక్షేమశాఖా మంత్రి సత్యవతి రాథోడ్ స్థానిక ఎమ్మెల్యే మీద, కాంగ్రెస్ పార్టీ మీద చేసిన విమర్శలను తిప్పికొట్టారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ పదేళ్ల పాటు తెలంగాణలో విధ్వంసపు పాలన చేసిన మీరు ఎమ్మెల్యే మురళీ




నాయక్ పై అవాకులు, చెవాకులు పేలడం సిగ్గుచేటన్నారు. మంత్రిగా ఉన్న సమయంలో ఈజిల్లాకు మీరు చేసిందేమిటో చెప్పాలన్నాడు. కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని కాళ్లకు చెప్పులు లేకుండా తిరిగి బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవాన్ని ఆయన కాళ్ళ దగ్గర పెట్టిన ఘనత నీకే దక్కిందని ఎద్దేవాచేశారు. మురళీ నాయక్ అంటే ఓ నిశ్శబ్ద విప్లవమన్నాడు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మానుకోటకు 400 కోట్ల నిధులు తెచ్చిన ఘనత మా ఎమ్మెల్యేకు దక్కిందన్నాడు. కేటీఆర్, కేసీఆర్ మానుకోట పర్యటనలో మానుకోటకిచ్చిన 50, కోట్లు, వార్డుల మౌలిక సదుపాయాల కోసం 1కోటి 98 లక్షల రూపాయల జీవోలు అన్నీ ఉత్తిట్టి జీవోలు అని ఆగ్రహం వెళ్లగక్కారు. ఆ జీవో కాపీలను చూపిస్తూ అవి నిజమైన జీవోలు అయితే అధికారంలో ఉండి గడ్డి పీకారా అని ప్రశ్నించారు. మీరుచేసిన పాపాలు శాపాలై మీకు ఓటమిని తెచ్చాయని అన్నాడు. ఆ కడుపు మంటతో అహం కారంతో స్థాయిని మరచి విమర్శలు చేయడం తగదన్నాడు. కేసీఆర్ కుటుంబానికి కట్టప్పలా, కట్టు బానిసలా ఊడిగం చేసిన మీకు కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతికత లేదన్నాడు. ఆరు గ్యారంటీలతో ప్రజా సంక్షేమ పథకాల అమలుతో తెలంగాణ భవిష్యత్తుకు బంగారు బాట వేస్తున్నామన్నాడు. ఇకనైనా మీరుకాని, మీ కేటీఆర్ కానీ, మానుకోట బిఆరెస్ నాయకత్వం కానీ ఇంకోసారి కారు కూతలు కూస్తే సహించేది లేదని హెచ్చరించారు. స్థాయిని మరిచి మీ కేటీఆర్ చేస్తున్న సవాలుకు మేము సరిపోతామని దమ్ముంటే మానుకోటకు ఇచ్చిన ఉత్తుత్తి జీవోలపై చర్చకు రావాలని ఓ కుర్చీని కూడా ఖాళీగా ఉంచామని అన్నాడు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మీపార్టీ తరపున నిలబడటానికి కూడా అభ్యర్థులు దొరకరన్నాడు. ఊరుకు ఒకరిద్దరు బాగుపడితే అది బిఆరెస్ పాలన, ఊరంతా బాగుపడితే అది కాంగ్రెస్ పాలన ఇందిరమ్మ రాజ్యమన్నాడు.నాయకులు సత్యమనోరమ,కమ్మగాని కృష్ణమూర్తి, నారాయణ్ సింగ్, సిరిపురం వీరన్న, గుగులోత్ రాములు నాయక్, భానోత్ హరిసింగ్ నాయక్, లకావత్ పద్మ, గంద్రాతి మల్లేష్, భూక్య లక్ష్మి, మాధవి, రాము పాల్గొన్నారు.

---

# భాష్యం వెంకటాచార్యులు గుండెపోటుతో ఆకస్మిక మృతి




**షాద్ నగర్, జులై 10:** భాష్యం వెంకటాచార్యులు ఈరోజు గుండెపోటుతో ఆకస్మిక మరణం తీవ్ర మనోవేదనకు గురయ్యాము. పిలిస్తే పలికే వెంకటాచార్యులు ఇక లేరని విషయం తలుచుకుంటేనే బాధాకరంగా అనిపిస్తుంది. కట్ట మైసమ్మ ఆలయం పునర్నిర్మాణంలో కీలక భూమిక వహించినారు. భాష్యం వెంకటాచార్యులు ఎక్కడ ఉన్నా, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని షాద్ నగర్ 22వ వార్డు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మరియు కట్ట మైసమ్మ ఆలయ గౌరవ సలహాదారులు వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నారు.

# ఓం శ్రీ గురుభ్యోనమః.... గురువులకు వందనాలు.... గురుపూజోత్సవ శుభాకాంక్షలు

**- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, న్యాయవాది, కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడు చెంది మహేందర్ రెడ్డి**

**షాద్ నగర్, జులై 10:** గురు పౌర్ణమి శుభ సందర్భంగా తనకు మార్గదర్శనం చేసిన ప్రథమ గురువు, తన అభిమాన గురువు గురించి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు న్యాయవాది కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడు చెంది మహేందర్ రెడ్డి మాటల్లో.....నాకు హైస్కూల్లో 1979లో మొట్టమొదట కలిసి స్కూల్లో చేరినప్పటి నుండి నేటి వరకు మరిచిపోని మరపురాని గురువర్యులు శ్రీ లింగవరపు కేశవరావు.మా నాన్నగారికి తోటి విద్యార్థి అయిన వారు ఒక చిన్న ఉత్తరంతో నన్ను స్కూల్లో చేర్చుకున్న మొదటి గురువు లింగవరపు కేశవరావు.పట్టణంలోని హై స్కూల్‌లో ఎగ్జామినేషన్ బ్రాంచ్ హెడ్ గా ఉన్న ఆయన నన్ను విద్యార్థులకు ఉపాధ్యాయులకు మరియు షాద్ నగర్ కు పరిచయం చేసిన మొట్టమొదటి గురువు.వారి అనుగ్రహంతో ఎల్లవేళలా మా మాస్టారు ఏ పని చెప్పినా స్కూల్లో కానీ బయటకాని ఒక క్రమశిక్షణ నమ్మకంతో నడిచే విధంగా నేర్పిన వారే నాకు మార్గదర్శకులు.అంతటి అవకాశం నాకిచ్చి నేటికీ నాపై ప్రేమ చూపించే గురువులకు పాదాభివందనం, సన్మానం చేసుకునే అవకాశం కల్పించినందుకు జీవితాంతం మర్చిపోలేని నా అభిమాన గురువుకు నమస్కారం.



# జనాభా నియంత్రణ తక్షణావశ్యకత !

ప్రతి ఏటా జూలై 11వ తేదీన 'ప్రపంచ జనాభా దినోత్సవాన్ని' నిర్వహిస్తున్నారు. ప్రపంచ జనాభా ఇప్పటికే 800 కోట్లు దాటింది. భారతదేశ జనాభా అధికారికంగా 140కోట్లకు చేరుకుంది. ఇందులో పెరుగుదలే తప్ప తక్కు ఉండదని చెప్పొచ్చు. జనాభా పెరుగుదలతో పాటు కనీస వసతులు, వనరులు లేకపోవడంతో భారతదేశం ఇంకా పేదరికంలోనే మగ్గుతోంది. ఇకపోతే ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదలకు, తరుగు దలకు సంబంధించిన విషయాల గురించి ప్రజలలో చైతన్యం తెచ్చేందుకుగాను ఐక్యరాజ్యసమితి 1989వ సంవత్సరంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ప్రారంభించింది. జనాభా నియంత్రణ అన్నది ఎవరికి వారు నిర్దేశించుకోవాల్సిన అవసరం ఉంది. ఆయా దేశాలు తమ దేశాల వనరుల ఆధారంగా నియంత్రణ చర్యలు పాటించాలి.నియంత్రణ లేకపోవడంతో ప్రపంచ జనాభా విపరీతంగా పెరిగి పోతున్నది. పెరిగిన జనాభా వలన పలు ప్రపంచ దేశాలు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నాయి. ప్రజలకు కనీస మౌలిక సదుపా యాలు కల్పించ లేక సతమతమ వుతున్నాయి. విద్య,వైద్యం,ఆరోగ్యం, త్రాగునీరు, పారిశుధ్యం వంటి అనేక అంశాల్లో ప్రభుత్వాలు ప్రజలకు న్యాయం చేయలేక పోతున్నాయి. పెరుగుతున్న జనాభా కారణంగా కనీస వసతుల కల్పన ఏ ప్రభుత్వాని కైనా తలకుమించిన భారంగా మారుతోంది. గృహకల్పన, అక్షరాస్యత, నిరుద్యోగం, పౌష్ఠికాహారం, ఉద్యోగ కల్పన వంటి అంశాలు విషమ సమస్యలుగా మారాయి. ప్రకృతి వైపరీత్యాలతో అనేక దేశాలు సతమతమవు తున్నాయి. చాలా దేశాల్లో ఈనాటికీ కనీస విద్య గగకుసుమంలా మారింది. ఆహార సమస్యతో అనేక దేశాలు అలమటిస్తున్నాయి. మనదేశంలో త్వరలోనే జగనగణన జరుగనుంది. ఈ క్రమంలో ఈ వానాకాల పార్లమెంట్ సమావేశంలో మన ప్రతినిధులు దీనిపై చర్చించాలి. ఇప్పటికే 140 కోట్లకు జనాభా చేరుకున్న క్రమంలో జనాభా నియంత్రణపై దృష్టి సారించాలి. లేకుంటే భారతదేశ వనరులు బతకడానికి సరిపోవు. జనభా నియంత్రణపై ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. చైనాలాగా జనాభా నియంత్రించకపోతే రానున్నరోజుల్లో



బతకడం దుర్లభంగా మారనుంది. చాలా దేశాలు దీన్ని పట్టించుకోక పోవడం వల్ల అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. జన విస్ఫోటనంతో ఎన్ని రకాల విపరీత పరిణామాలు జరగాలో అన్నీ జరుగుతన్నాయి. పర్యావరణ విపరీత పరిస్థితుల కారణంగా అధిక వర్షాలు లేదా, అస్సలు వర్షాలు పడక పోవడం, వనరులన్నీ తగ్గిపోవడం వంటి విపరీత పరిణామాలు చూస్తున్నాం. ఆహారధాన్యాల కొరత ఏర్పడనుంది. ప్రకృతి విధ్వంసం జరిగింది. ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయి. ఇలా ఎన్నో విపరీత పరిణామాలు చూస్తున్నాం. అవన్నీ అనుభవంలోకి స్తున్నాయి. ఎన్ని దుష్ప్రభావాలు కలగాలో కలుగుతున్నాయి. ఉన్న వనరుల విధ్వంసం జరిగింది. జనాలకు సరిపడా ఆహారధాన్యాలు అందడం లేదు. పంటలు తక్కువ....తినేవారు ఎక్కువయ్యారు. నిరుద్యోగం తాండవిస్తోంది. నానాటికి ప్రపంచంలో జనాభా పెరుగుతోంది. నానాటికి పెరుగుతున్న జనాభా..తద్వారా తలెత్తే దుష్పరి ణామాలను ప్రజలకు వివరించేందుకు, వారికి ఆయా సమస్యలపై అవగాహన కలిగించేందుకు పూనుకోవాలి. పల్లెలు, పట్టణాలు, నగరాలు జనంతో కిటకిటలాడుతున్నాయి. హోటళ్ళు, సినిమా హాళ్ళు, షాపింగ్ మాల్స్, కూరగాయల మార్కెట్లు, హాస్పటల్స్.. ఇలా ఒకటేమిటి బ్యాంకుల నుండి బట్టల దుకాణాల వరకు ఎక్కడ చూసినా జనం. ఇసుక వేస్తే రాలనంత మంది జనంతో ప్రతీ ప్రాంతం కిటకిట లాడుతున్నది. దీంతో నివాస స్థలాలు కూడా భారంగా మారయి. ఇల్లు అందరికీ హక్కు అన్నది పోయి అదో కలగా మిగిలింది. అగ్ర రాజ్యాలు సైతం ఆర్థికంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి... అన్నింటికి మించి ఆరోగ్య రంగంలో ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ విషయంలో ప్రపంచంలోని అనేక దేశాలు వెనుకబడి ఉన్నాము. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన సహస్రాబ్ది లక్ష్యాలను కూడా చేరుకోలేదు. అందరికీ ఆరోగ్యం అన్న లక్ష్యానికి ఇంకా దూరంగా వుండడానికి అధిక జనాభాయే కారణం. అయితే కొన్ని అంశాలలో అంతర్జాతీయ స్థాయి వైద్యం అందిస్తున్నామని చెప్పుకుంటున్నా...నేటికీ సామాన్యులకు అది కలగానే మిగిలింది. ఫార్మా, వ్యాక్సిన్ల రంగాల్లో ముందంజ వేస్తున్నా..జనాభాకు సరిపడా అందించలేని దుస్థితిలో ప్రపంచం ఉంది. మొత్తం మీద అధికా జనాభా ప్రధానంగా ఆరోగ్యరంగం అసమానతలకు కారణంగా మారింది. ఆధునిక జీవన శైలి, వివిధ రకాల ఆహారపు అలవాట్లతో మూడు ప్రధాన సమస్యలు మానవాళిని వెంటాడుతున్నాయి. ప్రస్తుతం రక్తపోటు, షుగర్ అనేవి చాలా సాధారణంగా మారిపోయాయి. కేవలం నగరాలు, పట్టణాలు కాకుండా పల్లెల్లోనూ ఈ సమస్యలు వెంటాడుతున్నాయి. కేవలం పని ఒత్తిడి కారణంగా ఈ జబ్బులు వస్తున్నాయన్నది సుస్పష్టం. సరైన ఆహారం తీసుకోకపోవడం, చిన్నారులు ఎక్కువగా ఎలక్ట్రానిక్ పరికరాలకు అలవాటు పడడం కారణాలుగా ఉన్నాయి. భారతదేశంలో ఊబకాయం కేసులు వేగంగా పెరుగుతున్నాయి. దీని కారణంగా ప్రజలు తీవ్రమైన వ్యాధుల బారిన పడుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఊబకాయం అనేది చిన్న సమస్య కాదని, ఇది ఒక వ్యాధిగా వృద్ధి చెందుతుందని చెప్పింది. స్థూలకాయం అంటే శరీరంలో కొవ్వు ఎక్కువగా ఉండట మని నిర్వచించారు. ఆకలిని అధిగమించేందుకు అడ్డమైన గడ్డీ తినడం వల్ల కూడా ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. ఇలాంటి వారికి సకాలంలో వైద్యం అందించాలన్నా ఖరీదుగా మారింది. ప్రపంచంలో జనాభా పెరుగుదలను కట్టడి చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వాలు లేకపోవడం ఈ దారుణానికి కారణంగా చూడాలి. ముఖ్యంగా భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ లాంటి దేశాలు జనాభా నియంత్రణపై దృష్టి పెట్టడం లేదు. దీంతో పెరుగుతున్న జనాభాతో వనరులపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఇది సకాలంలో చర్చించాల్సిన అతిపెద్ద సమస్యగా చూడాలి. జనాభా పెరుగుతున్న కొద్దీ సమస్యలు కూడా వాటంతట అవే పెరుగుతాయని గుర్తించాలి. ప్రతి కుటుంబం తమకు తాముగా జనాభా నియంత్రణకు కట్టుబడాలి. ప్రభుత్వాలు జనాభా నియంత్రణకు కఠిన చట్టాలు అమలు చేయాలి. లేకుంటే మరో పదేళ్లలో ఈ సమస్యను పరిష్కరిచలేని దశకు చేరుకోగలం.

---

## నదీజలాల సద్వినియోగంపై చర్చించాలి !

- పరస్పర అవగాహనతో కార్యాచరణ
- వృధా నీటిపై చర్చలతోనూ సత్ఫలితాలు

**అమరావతి/హైదరాబాద్,జూలై10:** ఇరు రాష్ట్రాల మధ్య నదీజలాల విషయంలో స్పష్టమైన అవగాహనకు రావాల్సి ఉంది. నదీజలాలు ఏటా సముద్రంలో కలుస్తున్నాయి. వాటిని సద్వినియోగం చేసుకునేందుకు ఉమ్మడిగా ప్రాజెక్టుకులను నిర్మించుకోవడం,





నిర్వహించుకోవడం అవసరం. అలాగే వాన నీటిని ఒడిసి పట్టుకోవడంలో ఇరు ప్రభుత్వాలు శ్రద్ద చూపాలి. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు వాననీటిని వృధాగా పోకుండా ఉమ్మడిగా ప్రణాళికలు సిద్ధంచేయాలి. ఇటీవల కృష్ణా,గోదవారి బోర్డుల్లో పరస్పర ఫిర్యాదులతో నీటి పంచాయితీలను కొనసాగించారు. తాజాగా బనకచర్ల పేరుతో పంచాయితీ మొదలయ్యింది. ఇలా ఎవరిక వారు కాకుండా, కలసి నదీజలాల సద్వినియోగంపై ఇరు రాష్ట్రాలు చర్చించాలి. ఉమ్మడి ప్రయోజనాలు ఆశించాలి. పరస్పర నిందలతో లాభం లేదని గుర్తించాలి కృష్ణ, గోదావరిల నుంచిచుక్కనీరు సముద్రంలో కలవకుండా చూసుకోవాలి. అంతేత్ప రాజకీయప్రయోజనాల కోసం పరస్పరం దుమ్మెత్తి పోసుకోవడం తగదు. ఇది వాంఛనీయం కూడా కాదు. ఇటీవల మరోమారు తెలుగు రాష్ట్రాల సిఎంలు కూర్చుని విభజన సమస్యలను ప్రస్తావించారు. పరస్పర అవగాహనతో ముందుకు పోతామని ప్రకటించారు. అదే సందర్భంలో జలవనరుల విసయంలో పరస్పర అవగాహన అవసరం. సున్నితమైన సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సుహృద్భావం ఉండాలే తప్ప రెచ్చగొట్టే విధానాలు సరికాదు. విపక్షాలు రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే పరిస్థితి రాకుండా చూడాలి. ఉభయ ప్రభుత్వాలు వీలున్నంత త్వరగా సామరస్యంగా జల వివాదాలను పరిష్కరించుకుని ఇటు రాయలసీమ అటు తెలంగాణలోని కరువు ప్రాంతాలకు నీటిని తరలించే ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి. ఇందులో ప్రదానంగా గోదావరి, కృష్ణాల నుంచి వృధాగా సముద్రంలో కలుస్తున్న నీటిని వినియోగించడంపై నిపుణులతో చర్చించాలి. విభజనకు ముందువరకు కలసి వున్న మనం ఇప్పుడు జగడాలు పడడం తగనిపనిగా పాలకలు,రాజకీయ పార్టీలు,నేతలు గుర్తించాలి. సమస్యలను ఎగదోసే రాజకీయ పార్టీల నేతల తీరును ఎండగట్టాలి. పొరుగు రాష్ట్రాలతో గొడవలు వద్దనుకుంటున్న ఇరు తెలుగు రాష్ట్రాల సిఎంలు ఈ విషయంలో హుందాగానే ఉంటున్నందున సమిష్టిగా సమస్యలను పంచుకోవాలి. తెలంగాణ మంత్రులు కూడా సంయమనంతో సమస్యలను చర్చించాలి. ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో మన బంధాలు బలపడాలి. ప్రభుత్వాలు తమ వాటా నికర జలాలకు కట్టుబడి ఉంటూ, మిగులు జలాలను ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో సామరస్యంగా పరిష్కరించుకోవాలే తప్ప భావోద్వేగాలు రెచ్చ గొట్టడం వాంఛనీయం కాదు. నిజానికి కృష్ణా,గోదావరి చివరి బేసిన్‌లో ఉన్నవి తెలుగు రాష్ట్రాలే. ఈ రెండు రాష్ట్రాలు ఈ నీటిని ఎలా ఉపయోగించుకోవాల అన్నది నిర్ణయించుకోవాలి. దీనిద్వారా ఇరు రాష్ట్రాల రైతాంగం బాగుపడుద్ది. సముద్రంలోకి నీరు వృధాగా పోకుండా ఉమ్మడిగా ప్రాజెక్టులను నిర్మించకునే అవకాశాలను పరిశీలించాలి. ఘర్షణల వల్ల నష్టపోయేది రెండు రాష్ట్రాల్లోని తెలుగు ప్రజలే అని గమనించాలి.కేంద్రం కూడా బోర్డులు ఏర్పాటు చేసినా ఫలితం కానరావడం లేదు. సమస్యలను పెద్దవిగా చేయకుండా పరిష్కరించే మార్గాలను చూపుతూ శాశ్వతంగా సమస్యలకు చెక్ పెట్టగలగాలి. ఆల్మట్టి,నారాయణపూర్ ప్రాజెక్టుల కారణంగా కృష్ణా నది కిందనున్న ప్రాజెక్టులకు ఇప్పటికే నీరు సక్రమంగా అందడం లేదు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కర్ణాటక, మహారాష్ట్రలకు కేటాయి ంచిన అదనపు జలాలను వారు వినియోగించుకుంటే ఉభయ తెలుగు రాష్ట్రాలకు మిగులు జలాలు కాదుకదా బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన నికర జలాలకు కూడా గ్యారంటీ ఉండదు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి కృష్ణాజలాల్లో తమ వాటాగా ఉన్న నికరజలాలకు గ్యారంటీని పొందడంతో పాటు బచావత్ ట్రిబ్యునల్ చెప్పిన పద్ధతిలో మిగులు జలాలను వినియోగించుకునే హక్కును తెలుగు రాష్ట్రాలు కాపాడు కోవాలి. ఇందు కోసం ముందుగా ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య పరస్పర విశ్వాసం, అవగాహన ఉండాలి. ఇరు రాష్ట్రాలు ఉమ్మడిగా కేంద్ర పెత్తనాన్ని ఎదుర్కోవలసి ఉంది. ఎవరివాటాలను వారు వాడుకునే విధంగా నడుచుకోవాలి. వివాదాన్ని కేంద్రమే పరిష్కరించాలని కోరడమనేది శత్రువుకు జుట్టు ఇచ్చినట్లు అవుతుంది. నీటి సమస్యలు భావోద్వేగాలను తీవ్రతరం చేయడం సరికాదు. అనేక సమస్యలను పరిష్కరించ లేని కేంద్రం ఇక జల వివాదాలను సరిదిద్దుతుందన్న నమ్మకం లేదు. అందువల్ల ఉన్న ఒప్పందాల మేరకు నడుచుకునే విధంగా తెలుగు రాష్ట్రాల సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు కూర్చుని మాట్లాడి సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలి. పోతిరెడ్డిపాడు నుంచి కిందకు పూర్తిస్థాయిలో నీరు రావాలంటే శ్రీశైలంలో 881 అడుగులు నీళ్లు ఉండాలి. శ్రీశైలంలో పూర్తి నీటి మట్టం 885 అడుగుల నీళ్లు ఉన్న రోజులు గత 20 ఏళ్లలో ఏడాదిలో 20 నుంచి 25 రోజులు కూడా లేవు. ఇలాంటి సమయంలో పోతిరెడ్డిపాడుకు పూర్తి స్థాయిలో నీటిని తీసుకెళ్లలేని పరిస్థితి. మరోవైపు పాలమూరు రంగారెడ్డి, డిండి ప్రాజెక్టు, కల్వకుర్తి సామర్థ్యం పెంచి 800 అడుగులలోపే నీటిని తీసుకునే వెసులుబాటు తెలంగాణకు ఉందంటున్నారు. 796 అడుగుల వద్దే తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి చేస్తోంది. 800 అడుగుల్లోపు లోనే మీకు కేటాయించిన నీటిని వాడుకుంటే తప్పులేనప్పుడు.. 881 అడుగులు ఉంటే తప్ప నీళ్లు వాడుకోలేని పరిస్థితి మాకున్నప్పుడు.. మేం 800 అడుగుల వద్దే మాకు కేటాయించిన నీటిని తీసుకోవడంలో తప్పేముందని ఎపి అధికారులు ప్రశ్నిస్తున్నారు. నిజానికి ఈ విషయాలపై స్పష్టత రావాలి. అలాగే రాజకీయంగా మరిన్ని చర్చలు చేయాలి. ఈ క్రమంలో నదీ జలాల పంపిణీ, నీటి పారుదల ప్రాజెక్టుల నిర్వహణ విషయమై రెండు తెలుగు రాష్ట్రాల మధ్య మరింత లోతుగా చర్చలు సాగాలి. నిజానికి సమస్య ఎక్కడుందో ఆలోచించాలి. ప్రజలకు తాగునీరు, సాగు అవసరాలు, జల విద్యుత్తు, పారిశ్రామిక అవసరాలు... ఇలా నీటి వినియోగ ప్రాధాన్యతలు అంతర్జాతీయ సూత్రాలకు అనుగుణంగా నిర్ణయించబడి ఉన్నాయి. ఆయా నియమాలను పాటిస్తూ, ఏవైనా ప్రత్యేక పరిస్థితులు ఏర్పడితే సర్దుబాటు చేసుకొని పరస్పరంగీకారంతో ఉమ్మడి ప్రాజెక్టులను నిర్వహించుకోవాలి. అప్పుడు కృష్ణా, గోదావరుల్లో మనకు ఉన్నంత నీరును సద్వినియోగం చేసుకోవచ్చు.





## వర్షాలతో సీజనల్ వ్యాధుల భయం

- మలేరియా,డెంగ్యూల ప్రభావం



**శ్రీకాకుళం,జూలై10:** యేటా వానా కాలంలో వ్యాధుల ముప్పు పెరిగి పేదల జీవితాలు దుర్భరమవుతున్నాయి. మలేరియా, డెంగ్యూ, చికున్‌గు న్యా, మెదడువాపు, ఫైలేలేరియా, అతిసారం, టైఫాయిడ్, తదితర సీజనల్ వ్యాధులు గ్రామీణులను తీవ్రంగా వేధిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉండే చోట దోమలు వృద్ధి చెందే అవకాశమున్నందున పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించాలని వైద్యారోగ్య శాఖ ఏటా హెచ్చరిస్తూనే ఉంది. ఇందుకు సంబంధించి ఇటీవల ఆయన సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధులతో పాటు, కరోనా నియంత్రణ చర్యలను కూడా ఏకకాలంలో కొనసాగించాలని వైద్య ఆరోగ్యశాఖల అధికారులకు సూచించారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీటిసంబదిత, కీటక సంబందిత వ్యాధులు ప్రబలుతున్నందున్న జాగ్రత్తగా ఉండాలనిఆయా శాఖలను ఆదేశించారు. ఏజెన్సీ గ్రామాల్లో ఉన్న సామాజిక, బౌగోళిక వైరుధ్యాల కారణంగా యేటా వానాకాలంలో అంటు వ్యాధులతో పాటు డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక జ్వరాలు కూడా ప్రబలడం ఇక్కడ సర్వసాధారణంగా మారింది. మలేరియా మహమ్మారి మళ్లీ విజృంభిస్తున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ గుర్తించింది. సమస్యాత్మక ప్రాంతాల జాబితాలో..ఈ నేపథ్యంలోనియంత్రణ చర్యలు చేపట్టాలని ఇప్పటికే జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. మలేరియా, డెంగ్యూ జ్వరాలతో బాదితులు మరణించినట్లు అధికారికంగా రికార్డు కాకపోయినా ఏజెన్సీలో ఎలాంటి దయాగ్నసిస్ చేయని కేసులే అధికంగా ఉన్నాయంటున్నారు. కాగా వైద్య ఆరోగ్య శాఖ యంత్రాంగం ప్రస్తుతం సీజనల్ వ్యాధుల నియంత్రణపై దృష్టి సారించామని చెబుతున్నా మారుమూల గ్రామాల్లో రహదారులు సరిగ్గా లేని కారణంగా సిబ్బంది గ్రామాల్లోకి వెళ్లి శాంపిల్స్‌ను సేకరించే పరిస్థితులు అంతంత మాత్రమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దాంతో చాలా మంది జ్వరాల బారిన పడిన రోగులు అందుబాలులో ఉండే ఆర్‌ఎంపీలు, సాంప్రదాయ నాటు వైద్యాన్ని ఆశ్రయిస్తూ ప్రాణాల మీదకి తెచ్చుకుంటున్నారు. ఇదిలా ఉండగా ఏజెన్సీలో మలేరియా వంటి వ్యాధుల నియంత్రణ కోసం ఆదివాసీ గ్రామాల్లో వేల దోమ తెరలను పంపిణీ చేశారు. మారుమూల అటవీ గ్రామాల్లో ప్రతి సీజన్‌లో అంటు వ్యాధులు ప్రబలి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి ఉత్పన్నమవుతోంది. అత్యంత సమస్యాత్మక ప్రాంతాలకు సిబ్బంది కనీసం కాలినడకన కూడా వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. వర్షాకాలంలో వాగులు, వంకలు దాటుకుంటూ అక్కడి చేరుకోవడం వైద్య సిబ్బందికి కత్తిమీద సాములా మారింది.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రత్యక్షంగా ప్రజల పక్షం
శుక్రవారం, 11 జులై 2025




# సిరీస్ పట్టేసింది

- చరిత్ర సృష్టించిన భారత మహిళల జట్టు
- ఇంగ్లాండ్‌పై టీమ్ఇండియా గ్రాండ్ విక్టరీ

భారత మహిళల జట్టు చరిత్ర సృష్టించింది. ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌లో మరో మ్యాచ్ మిగిలుండగానే 3- 1 తేడాతో నెగ్గింది. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా నాలుగో మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఇంగ్లాండ్ నిర్దేశించిన 127 పరుగుల లక్ష్యాన్ని 17 ఓవర్లలోనే నాలుగు వికెట్లు కోల్పోయి ఛేదించింది. స్మృతి మంధాన (32 పరుగులు), షఫాలీ వర్మ (31 పరుగులు), రోడ్రిగ్స్ (24 పరుగులులి), హర్మన్‌ప్రీత్ కౌర్ (26 పరుగులు) రాణించారు.అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 126 పరుగులు చేసింది. భారత బౌలర్ల దెబ్బకు ఇంగ్లాండ్ విలవిల్లాడింది. సోఫియా దంక్లీ (22 పరుగులు) టాప్ స్కోరర్. భారత బౌలర్లలో రాధా యాదవ్ 2, శ్రీ చరణి 2, అమన్‌జోత్ కౌర్, దీప్తి శర్మ ఒక్కో వికెట్ తీశారు. కాగా, ఇరుజట్ల మధ్య ఐదో మ్యాచ్ జూలై 12న జరగనుంది. ఈ మ్యాచ్‌కు ఎడ్జ్‌బాస్టన్ వేదిక కానుంది. మొదటి రెండు టీ20ల్లో నెగ్గిన టీమ్ఇండియా మూడో మ్యాచ్‌లో త్రుటిలో విజయాన్ని చేజార్చుకుంది. మూడో మ్యాచ్‌లో భారత్ 5 పరుగుల స్వల్ప తేడాతో ఓడింది. ఇక నాలుగో టీ20లో టీమ్ఇండియా కమ్‌బ్యాక్ ఇచ్చింది. ఈ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసి ఇంకో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ పట్టేసింది. అయితే ఇంగ్లాండ్‌పై సిరీస్ నెగ్గడం భారత మహిళల జట్టుకు ఇదే తొలిసారి. ఇరుదేశాల మధ్య ఇప్పటి వరకు ఆరు ద్వైపాక్షిక సిరీస్‌లు జరిగాయి. ఇందులో అన్ని సిరీస్‌లు ఇంగ్లాండే గెలిచింది. 2006లో దర్బీలో ఇంగ్లాండ్‌తో జరిగిన ఏకైక టీ20లో మాత్రం భారత్ గెలుపొందింది.

# చరిత్ర సృష్టించిన హర్మన్‌ప్రీత్ కౌర్..

మాంచెస్టర్‌లో జులై 9న జరిగిన నాల్గవ టీ20%×% మ్యాచ్‌లో భారత మహిళల జట్టు ఇంగ్లాండ్‌పై ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించి, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 3–1 ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌కు జీవితంలో మర్చిపోలేని విధంగా మారింది. ఆమె గతంలో మిథాలీ రాజ్ పేరిట ఉన్న ఒక ఆల్–టైమ్ మ్యాచ్‌ల రికార్డును సమం చేసింది. హర్మన్‌ప్రీత్ కౌర్ ఇప్పుడు భారత్ తరఫున 333 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడింది. ఇది మిథాలీ రాజ్‌తో సమానంగా భారత మహిళా క్రికెటర్‌కు అత్యధిక మ్యాచ్‌లు. మరో ఒక్క మ్యాచ్ ఆడితే, ఆమె భారత మహిళల క్రికెట్ చరిత్రలో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన క్రీడాకారిణిగా నిలవనుంది. 36 ఏళ్ల హర్మన్‌ప్రీత్ 2009 మార్చి 7న అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసింది.హర్మన్‌ప్రీత్ కౌర్ భారత క్రికెట్‌లో ఆల్‌రౌండర్‌గా కొనసాగుతోంది. బ్యాట్, బంతి రెండింటితోనూ ఆమె అదరగొడుతుంది. ఇప్పటివరకు ఆడిన 6 టెస్టు మ్యాచ్‌లలో 200 పరుగులు చేసింది. ఇందులో ఆమె అత్యధిక స్కోరు 69. బౌలింగ్‌లో 12 వికెట్లు తీసింది. వన్డేల విషయానికి వస్తే, 146 మ్యాచ్‌లలో 3943 పరుగులు సాధించింది. ఇందులో 6 సెంచరీలు, 19 అర్ధ సెంచరీలు ఉన్నాయి. ఆమె అత్యుత్తమ వ్యక్తిగత స్కోరు 171 నాటౌట్. వన్డేల్లో 31 వికెట్లు పడగొట్టింది.ఇక టీ20 ఫార్మాట్‌లో, 181 మ్యాచ్‌లలో 3639 పరుగులు చేసింది. ఇందులో ఒక సెంచరీ, 14 అర్ధ సెంచరీలు ఉన్నాయి. టీ20లలో 32 వికెట్లు కూడా తీసింది.టాస్ గెలిచిన ఇంగ్లాండ్ మొదట బ్యాటింగ్ ఎంచుకొని 126 పరుగులు చేసింది. దీనికి బదులుగా భారత జట్టు 17 ఓవర్లలో కేవలం నాలుగు వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించింది. హర్మన్‌ప్రీత్ 26 పరుగులు చేసి భారత్ సిరీస్ గెలవడంతో సాయపడింది.నాల్గవ టీ20%×% లో మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 126 పరుగులు చేసింది. ఓపెనర్ సోఫీ దంక్లీ 19 బంతుల్లో 22 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. బౌలింగ్‌లో భారత్ తరఫున రాధా యాదవ్ అద్భుత ప్రదర్శన చేసింది. తన 4 ఓవర్ల స్పెల్‌లో కేవలం 15 పరుగులు ఇచ్చి 2 వికెట్లు తీసింది. శ్రేయంక పాటిల్ కూడా రెండు కీలక వికెట్లను పడగొట్టింది. 127 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన భారత్, స్మృతి మంధాన(32), షెఫాలీ వర్మ(31)లతో మంచి ఆరంభాన్ని పొందింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 25 బంతుల్లో 26 పరుగులు చేసింది. జెమీమా రోడ్రిగ్స్ 24 పరుగులతో నాటౌట్‌గా నిలిచి, ఆరు వికెట్లు మిగిలి ఉండగానే, మూడు ఓవర్లు మిగిలి ఉండగానే విజయాన్ని ఖాయం చేసింది. ఈ విజయంతో భారత్ ఇప్పుడు సిరీస్‌లో 3–1 ఆధిక్యంలో ఉంది. జూలై 12న బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగే చివరి టీ20ఒక లాంఛనప్రాయంగా మారింది. దీని తర్వాత, రెం డు జట్లు మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌పై దృష్టి సారిస్తాయి.



# భారత షాట్‌పుట్ క్రీడాకారిణి జాస్మిన్ కౌర్‌పై సస్పెన్షన్



భారత ప్రముఖ షాట్‌పుట్ క్రీడాకారిణి జాస్మిన్ కౌర్ డోపింగ్ పరీక్షలో విఫలం కావడంతో జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ ఆమెను తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. నాడ్ విడుదల చేసిన సస్పెండ్ చేయబడిన క్రీడాకారుల జాబితాలో జాస్మిన్ కౌర్ పేరు కూడా ఉంది. 22 ఏళ్ల జాస్మిన్ కౌర్.. ఈ ఏడాది డెహ్రాడూన్‌లో జరిగిన క్రీడల్లో 15.97 మీటర్ల వ్యక్తిగత అత్యుత్తమ త్రోతో బంగారు పతకం సాధించింది. పంజాబ్‌కు చెందిన ఈ క్రీడాకారిణి గత ఏడాది జరిగిన విశ్వవిద్యాలయాల మధ్య పోటీలలో 14.75 మీటర్లు త్రో చేసి రెండో స్థానంలో నిలిచింది. ఆమెకు దగ్గు మందులలో సాధారణంగా కనిపించే టెర్బుటాలినే అనే ఉత్ప్రేరకం డోపింగ్ పరీక్షలో కనుగొనబడింది. ఇదిలా ఉండగా.. 20 ఏళ్ల లోపు ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రజత పతకం సాధించిన రెజ్లర్ నితికపై 4 సంవత్సరాల నిషేధం విధించబడింది. ఈ నిషేధం గత ఏడాది మే 28 నుంచి అమల్లోకి వచ్చింది. పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించడంతో పాటు ఆసియా ఛాంపియన్ షిప్‌లో రజత పతకం సాధించిన జూనియర్ ప్రపంచ ఛాంపియన్ రెజ్లర్ రితిక హుడాకు కొన్ని రోజుల క్రితం విధించిన నిషేధాన్ని అనుసరించి, ఇప్పుడు మరో ఇద్దరికి నిషేధం విధించబడింది.రితిక హుడాకు జులై 7న తాత్కాలిక నిషేధం విధించబడింది. ఢిల్లీలో జరిగిన ఎంపిక పోటీల సందర్భంగా నాడా సేకరించిన మూత్ర నమూనాలో డోపింగ్‌కు పాల్పడినట్లు కనుగొనబడటంతో ఈ చర్య తీసుకున్నారు. ఈ వరుస సంఘటనలు భారత క్రీడా ప్రపంచంలో పెద్ద సంచలనం సృష్టించాయి. డోపింగ్ వాడకం పట్ల క్రీడాకారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు తేల్చి చెప్పారు.

# సారాతో సందడి చేసిన శుభమన్



భారత మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ తన యువీక్యాన్ ఫౌండేషన్ కోసం జులై 8, 2025న లండన్‌లో ఒక ఛారిటీ డిన్నర్‌ను ఏర్పాటు చేశాడు. ఈ విందులో క్రికెట్ ప్రపంచంలోని అనేక మంది ప్రముఖులు పాల్గొన్నారు. క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించడానికి, చికిత్స కోసం నిధులు సేకరించడానికి ఈ డిన్నర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విందుకు భారత టెస్ట్ జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తన టీమ్ మొత్తంతో కలిసి వచ్చాడు. ఈ నేపథ్యంలో శుభమన్ గిల్ ఒక ఫోటో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ ఫోటోలో సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ గిల్‌తో కలిసి కనిపించడం మళ్ళీ చర్చకు దారితీసింది.క్యాన్సర్ మహమ్మారిని జయించిన తర్వాత యువరాజ్ సింగ్ 2011లో యువీక్యాన్ ఫౌండేషన్‌ను స్థాపించాడు. ఈ ఫౌండేషన్ క్యాన్సర్ గురించి అవగాహన కల్పించడానికి, ముందుగానే గుర్తించడాన్ని ప్రోత్సహించడానికి, రోగులకు ఆర్థిక సహాయం అందించేందుకు పనిచేస్తుంది. దానిలో భాగంగానే లండన్‌లో జరిగిన ఈ ఛారిటీ డిన్నర్ లక్ష్యం ఫౌండేషన్ కోసం నిధులను సేకరించడం. ఇప్పుడు ఈ కార్యక్రమంలో శుభ్‌మన్ గిల్, సారా టెండూల్కర్ కనిపించిన ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అయింది.వైరల్ అవుతున్న ఫోటోలో శుభ్‌మన్ నవ్వుతూ కనిపించాడు. సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ అతని ముందు కూర్చుని ఉంది. అయితే, ఈ ఫోటో గిల్ తన జట్టుతో విందుకు వచ్చినప్పుడు, సారా అప్పటికే అక్కడ ఉన్నప్పుడు తీసినది అని చెబుతున్నారు. సారా టెండూల్కర్ ఈ ప్రోగ్రాం ఫోటోను తన సోషల్ మీడియా అకౌంట్లో షేర్ చేసింది. అందులో ఆమె తన ఫ్రెండ్స్‌తో కనిపించింది.శుభ్‌మన్ గిల్ పేరు మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్‌తో చాలాసార్లు వినిపించింది. ఒకానొక సమయంలో వీరిద్దరి మధ్య ప్రేమ సంబంధం ఉన్నట్లు వదంతులు ప్రచారంలోకి వచ్చాయి. దీనికి బలం చేకూర్చేలా ఇద్దరూ గతంలో సోషల్ మీడియాలో ఒకరినొకరు ఫాలో అయ్యేవారు. అలాగే, పరస్పరం పోస్ట్‌లకు లైక్ చేయడం, కామెంట్ చేయడం కూడా జరిగేది. కానీ ఆ తర్వాత ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకోవడం ద్వారా వదంతులకు తెర దించారు. అయితే, శుభ్‌మన్, సారా ఈ వదంతుల గురించి ఇప్పటివరకు బహిరంగంగా నోరు విప్పలేదు.

# ఇంగ్లాండ్‌ను తొలి సెషన్‌లోనే దెబ్బకొట్టాడు



- లార్డ్స్ టెస్టులో టీమ్ఇండియా హవా
- ఇంగ్లాండ్ నడ్డి విరిచిన నితీశ్ కుమార్ రెడ్డి

లార్డ్స్ టెస్టులో టీమ్ఇండియా యువ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి జట్టుకు తొలి సెషన్‌లోనే బ్రేక్ ఇచ్చాడు. టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్‌ను తొలి సెషన్‌లోనే దెబ్బకొట్టాడు. ఓపెనర్లు జాక్ క్రాలీ (18 పరుగులు), బెన్ డకెట్ (23 పరుగులు) ను పెవిలియన్ చేర్చి టీమ్ఇండియా డగౌట్‌లో జోష్ నింపాడు. దీంతో 50 పరుగులలోపే ఇంగ్లాండ్ రెండు వికెట్లు కోల్పోయింది.డ్రింక్స్ బ్రేక్ వరకు 14వ ఓవర్‌లలో ఇంగ్లాండ్ స్కోర్ 39–0. ఇక డ్రింక్స్ బ్రేక్ అనంతరం కెప్టెన్ గిల్, నితీశ్‌కు బంతినిచ్చాడు. అయితే రెండో బంతికే డకెట్ ఫోర్ బాదాడు. ఆ తర్వాత బంతికే డకెట్‌ను అద్భుత బంతితో నితీశ్ బోల్తా కొట్టించాడు. నితీశ్ వేసిన షార్ట్ బాల్‌ను ఆడేందుకు డకెట్ ప్రయత్నించాడు. అది బ్యాట్‌కు ఎడ్జ్ అయ్యి కీపర్ రిషబ్ పంత్ చేతిలో పడింది. దీంతో ఇంగ్లాండ్ 43 పరుగుల వద్ద తొలి వికెట్ కోల్పోయింది. ఇలా జట్టుకు నితీశ్ తొలి బ్రేక్ ఇచ్చాడు.ఇక డకెట్ ఔట్ అవ్వడంతో ఒలీ పోప్ క్రీజులో వచ్చాడు. ఎదుర్కొన్న రెండో బంతిని సింగిల్‌గా మలిచాడు. ఆఖరి బంతికి జాక్ క్రాలీ క్రీజులో ఉన్నాడు. ఈసారి కూడా సింపుల్‌గా స్లో డెలివరీ వేశాడు నితీశ్. ఈ బంతి కూడా క్రాలీ బ్యాట్‌ను తాకి వికెట్ల వెనుక కీపర్ చేతుల్లో పడింది. అంతే క్రాలీ 43 బంతులాడిన క్రాలీ 18 పరుగుల వ్యక్తిగత స్కోర్‌తో పెవిలియన్ చేరాల్సి వచ్చింది. దీంతో ఇంగ్లాండ్ డగౌట్ నిశబ్దంగా మారిపోయింది. అలా నాలుగు బంతుల వ్యవధిలో ఇంగ్లాండ్ ఓపెనర్లు ఇద్దరినీ కోల్పోయింది. ప్రస్తుతం 22 ఓవర్లకు ఇంగ్లాండ్ 73–2 స్కోర్ తో ఉంది. క్రీజులో జో రూట్ (19), ఒలీ పోప్ (7) ఉన్నారు. కాగా నితీష్ పెర్ఫార్మెన్స్‌కు ఫిదా అయిన కెప్టెన్ గిల్ మామా అంటూ మరింత ఉత్సాహపరిచాడు. స్టంప్స్ మైక్‌లో రికార్డు అయిన ఆడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. టీమిండియా మరోసారి టాస్ గెలవడంలో విఫలమైంది, ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో ఇది వరుసగా మూడో టాస్ ఓటమి. లార్డ్స్‌లో జరిగిన మూడవ టెస్ట్‌లో, ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. తొలి బౌలింగ్ స్పెల్‌ను జస్ప్రీత్ బుమ్రా, ఆకాశ్ దీప్ ప్రారంభించారు. పది ఓవర్ల తర్వాత కూడా వికెట్ రాకపోవడంతో బౌలింగ్ స్పెల్ మార్చారు. నితీష్ రెడ్డిని బౌలింగ్‌కు దించాడు కెప్టెన్ గిల్. కెప్టెన్ తనపై ఉంచి నమ్మకాన్ని నితీష్ ప్రూవ్ చేసుకున్నాడు. మూడో బంతికే డకెట్‌ను అవుట్ చేశాడు. రెండో బంతికి ఫోర్ కట్టిన ఇంగ్లీష్ ఓపెనర్‌ను తర్వాత బంతికే బోల్తా కొట్టించాడు. లెగ్ సైడ్ వేసిన షార్ట్ బంతి రావడంతో దాన్ని కూడా బౌండరిగా మార్చాలని చూశాడు. కానీ అతని ఎత్తు పారలేదు. బంతి డకెట్ గ్లావ్‌కు తగిలి పంత్ చేతికి చిక్కింది. అంతే 23 పరుగులు చేసిన డకెట్ పెవిలియన్ బాటపట్టాల్సి వచ్చింది. అదే ఓవర్‌లో ఆఖరి బంతికి నితీష్ రెడ్డి మరో మ్యాజిక్ చేశాడు. ఈసారి మరో ఓపెనర్ క్రాలేని అవుట్ చేశాడు. 4 బంతుల వ్యవధిలోనే ఇద్దరు ఓపెనర్లను అవుట్ చేశాడు. బంతిని లూప్ చేయడంతో క్రాలే టెంప్ట్ అయ్యాడు. దీంతో బంతి గ్లోవ్‌ను తాకుతూ స్టంప్స్ వెనుక ఉన్న పంత్ చేతిలో పడింది. దీంతో క్రాలే 18 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. తొలి ఓవర్‌లోని వికెట్లు తీయడంతో టీమిండియా కెప్టెన్ సహా సహచర ఆటగాళ్లంతా నితీష్ రెడ్డిని మరింతగా ప్రోత్సహించారు. తెలుగులో మాట్లాడుతూ శభాష్ అంటూ కితాబు ఇచ్చారు. ఓ అద్భుతమైన బంతిని చూసి బాగుందిరా మామా అంటూ పొగడటం స్టంప్‌మైక్‌లో రికార్డు అయింది.

శుక్రవారం, 11 జులై 2025

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# మళ్లీ థియేటర్లలోకి 'బాహుబలి'...

## రెండు భాగాలు కలిపి ఒకే సినిమాగా విడుదల

భారతీయ సినిమా చరిత్రలో ఒక సంచలనం సృష్టించిన 'బాహుబలి' చిత్రం మరోసారి థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమవుతోంది. ఈ సినిమా విడుదలై పదేళ్లు పూర్తయిన సందర్భంగా, రెండు భాగాలను కలిపి ఒకే చిత్రంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో ఈ సంయుక్త భాగాన్ని ఈ ఏడాది అక్టోబర్ 31న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి వెల్లడించారు.
ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని దర్శకుడు రాజమౌళి, కథానాయకుడు ప్రభాస్ సోషల్ మీడియాలో తమ ఆనందాన్ని పంచుకున్నారు. "పదేళ్ల క్రితం ఒక ప్రశ్న దేశాన్ని ఏకం చేసింది. ఇప్పుడు ఆ ప్రశ్న, సమాధానం రెండూ కలిసి ఒకే గ్రాండ్ ఎపిక్‌గా వస్తున్నాయి" అంటూ ప్రభాస్ పేర్కొన్నారు. ఎన్నో జ్ఞాపకాలు, అంతులేని స్ఫూర్తినిచ్చిన ఈ ప్రయాణం పదేళ్లు పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందని రాజమౌళి తెలిపారు.'బాహుబలి: ది బిగినింగ్', 'బాహుబలి: ది కన్‌క్లూజన్' చిత్రాలను కలిపి ఒకే సినిమాగా చూడాలన్న అభిమానుల కోరిక ఈ రీ-రిలీజ్‌తో నెరవేరనుంది. ఈ ప్రకటనతో ప్రభాస్ అభిమానులు, సినీ ప్రియులు సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేస్తున్నారు. దశాబ్ద కాలం తర్వాత కూడా అదే ఆదరణతో 'బాహుబలి' మళ్లీ థియేటర్లలోకి రానుండటం విశేషం.

# పవన్ చేతుల్లో నా కూతురు.. నాకో వరం

## : 'హరిహర వీరమల్లు' దర్శకుడి ఎమోషనల్ పోస్ట్


పవర్ స్టార్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ 'హరిహర వీరమల్లు' చిత్ర దర్శకుడు జ్యోతికృష్ణ భావోద్వేగానికి గురయ్యారు. ఓ అపురూపమైన ఫొటోను పంచుకుంటూ, అది తన హృదయానికి ఎంతో దగ్గరైందని తెలిపారు. ఆయన పెట్టిన సోషల్ మీడియా పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది.వివరాల్లోకి వెళితే, జ్యోతికృష్ణ తన తండ్రి, ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం, తన భార్యతో కలిసి పవన్ ను కలిశారు. ఈ సందర్భంగా తీసిన ఫొటోలో పవన్ కల్యాణ్.. జ్యోతికృష్ణ కుమార్తె అహానాను ఎత్తుకుని కనిపించారు. తన కుమార్తె మొదటి పుట్టినరోజు సందర్భంగా ఈ ఫొటోను 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. "నా హృదయానికి ఎప్పటికీ దగ్గరగా ఉండే ఫొటో ఇది. కేవలం వృత్తిపరమైన జ్ఞాపకం మాత్రమే కాదు, జీవితకాలం గుర్తుంచుకునేది" అని రాసుకొచ్చారు.పవన్ పై తనకున్న గౌరవాన్ని వివరిస్తూ, "ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారి పక్కన 'హరిహర వీరమల్లు' దర్శకుడిగా నిల్చోవడం ఇప్పటికీ నమ్మశక్యంగా లేదు. సినిమా గొప్పతనాన్ని, దాని పట్ల చూపించాల్సిన నిబద్ధతను తెలిపి, నాలో స్ఫూర్తి నింపిన వ్యక్తి ఆయన. ఈ ఫొటోలో నా కుటుంబం ఉంది. పవన్ గారి చేతుల్లో నా కుమార్తె అహానా ఉంది. కొన్ని ఫొటోలు కథలుగా మారతాయి. కానీ ఇది నాకు వరం లాంటిది" అని జ్యోతికృష్ణ పేర్కొన్నారు.ప్రముఖ దర్శకుడు క్రిష్ మధ్యలో వదిలివెళ్లిన 'హరిహర వీరమల్లు' ప్రాజెక్ట్‌ను, తన తండ్రి ఏఎం రత్నం కోరిక మేరకు జ్యోతికృష్ణ పూర్తి చేసిన విషయం తెలిసిందే. ఏఎం రత్నం సమర్పణలో ఆయన సోదరుడు దయాకర్ రావు నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 24న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.



## భారీ పోరాటాల చిత్రీకరణలో..

# నాని'ది పారడైజ్'.

నేచురల్ స్టార్ నాని ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'ది పారడైజ్'.శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి ఈ మూవీని భారీగా నిర్మిస్తున్నారు. దసరా బ్లాక్‌బస్టర్ తర్వాత నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రం కోసం మరో%-%సారి చేతులు కలిపారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ఆర్ఎఫ్‌సిలో జరుగుతోంది. స్పెషల్ గా వేసిన మాసీవ్ సెట్ లో ఫైట్ మాస్టర్ రియల్ సతీష్ సూపర్‌విజన్‌లో భారీ యాక్షన్ ఎపిసోడ్‌ను చిత్రీకరిస్తున్నారు.ఈ యాక్షన్ సీక్వెన్స్ కోసం రియల్ సతీష్ మాస్టర్‌తో పాటు ఫారిన్ స్టంట్ మాస్టర్స్ కూడా వర్క్ చేస్తున్నారు. ఈ యాక్షన్ సీక్వెన్స్ సినిమాలో హైలెట్ గా ఉండనుంది. 'ది పారడైజ్' గ్లోబల్ లెవెల్‌కు వెళ్లబోతోంది. ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్‌తో కలిసి 8 భాషలలో విడుదల కానుంది. మార్చి 26, 2026న 'ది పారడైజ్' ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.



# ధనుష్ సినిమా నుంచి పూజా ఔట్!



ఒకప్పుడు వరుస విజయాలతో సౌత్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్‌గా వెలుగొందిన పూజా హెగ్డేకు ఈమధ్య కాలం కలిసి రావడం లేదు. వరుస ఫ్లాపుల కారణంగా ఆమె కెరీర్ కాస్త నెమ్మదించింది. ఈ ప్రభావం తాజాగా ఆమెకు దక్కాల్సిన ఓ క్రేజీ ఆఫర్‌పై పడింది. కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ సరసన నటించే అవకాశాన్ని పూజా హెగ్డే కోల్పోయినట్లు తెలుస్తోంది. ఆమె స్థానంలో ప్రస్తుతం మంచి ఫామ్‌లో ఉన్న మలయాళ బ్యూటీ మమితా బైజును ఎంపిక చేసినట్లు సమాచారం.
సినీ పరిశ్రమలో విజయాలు, అపజయాలు కెరీర్‌ను ఎంతగా ప్రభావితం చేస్తాయో చెప్పడానికి ఈ ఘటనే నిదర్శనం. గతంలో పూజా హెగ్డే దక్షిణాదితో పాటు బాలీవుడ్‌లోనూ స్టార్ హీరోయిన్‌గా భారీ రెమ్యునరేషన్ అందుకున్నారు. అయితే 'రాధే శ్యామ్', 'బీస్ట్', 'ఆచార్య' నుంచి ఇటీవల వచ్చిన 'రెట్రో' వరకు ఆమె నటించిన చిత్రాలు బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచాయి. దీంతో ఆమె క్రేజ్ కొంతమేర తగ్గింది.ఈ నేపథ్యంలోనే ధనుష్ హీరోగా దర్శకుడు విగ్నేష్ రాజా తెరకెక్కించనున్న కొత్త సినిమా కోసం మొదట పూజా హెగ్డేని అనుకున్నారు. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో ఆమెను పక్కనపెట్టి, 'ప్రేమలు' సినిమాతో సెన్సేషన్ అయిన మమితా బైజును ఫైనల్ చేశారని కోలీవుడ్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే మమితా.. దళపతి విజయ్, సూర్య వంటి స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇప్పుడు ధనుష్ సినిమాలో ఛాన్స్ రావడంతో ఆమె కెరీర్ దూసుకుపోవడం ఖాయమని విశ్లేషకులు అంటున్నారు.అయితే ఈ ఒక్క ఆఫర్ చేజారినప్పటికీ, పూజా హెగ్డే చేతిలో ప్రస్తుతం పెద్ద ప్రాజెక్టులే ఉన్నాయి. ఆమె రజనీకాంత్, విజయ్, లారెన్స్ వంటి స్టార్ హీరోల సినిమాల్లో నటిస్తూ బిజీగానే ఉన్నారు.

# టాలీవుడ్‌లో కలకలం.. విజయ్ దేవరకొండ, రానా సహా 29 మంది సెలబ్రిటీలకు ఈడీ



ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రచారానికి సంబంధించిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ఏకంగా 29 మంది సినీ ప్రముఖులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, కంపెనీలపై మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద కేసులు నమోదు చేసింది. ప్రముఖ నటులు విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, నిధి అగర్వాల్, అనన్య నాగళ్ల వంటి వారి పేర్లు ఈ జాబితాలో ఉండటం టాలీవుడ్‌లో కలకలం రేపుతోంది.
గతంలో సైబరాబాద్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను ఆధారంగా చేసుకుని ఈడీ ఈ దర్యాప్తును చేపట్టింది. ఈ సెలబ్రిటీలు భారీ మొత్తంలో పారితోషికాలు తీసుకుని, నిషేధిత బెట్టింగ్ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలంటూ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేశారన్నది ప్రధాన ఆరోపణ. వీరి ప్రచారం కారణంగా ఎంతోమంది యువత ఈ యాప్‌ల బారిన పడి, ఆర్థికంగా చితికిపోయి ఆత్మహత్యలకు పాల్పడ్డారని పోలీసుల ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.
ఈ కేసులో యాంకర్లు శ్రీముఖి, వర్షిణి సౌందరరాజన్, సిరి హనుమంతుతో పాటు పలువురు బుల్లితెర నటులు, యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల పేర్లను కూడా చేర్చారు. తెలంగాణ గేమింగ్ చట్టం, ఐటీ చట్టంలోని వివిధ సెక్షన్ల కింద హైదరాబాద్ పోలీసులు కేసు నమోదు చేయగా, ఇప్పుడు ఈడీ దర్యాప్తుతో ఈ కేసు మరింత తీవ్రరూపం దాల్చింది. త్వరలోనే వీరందరినీ విచారణకు పిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది.

## ప్రివ్యూ వేళ బ్రెయిన్ స్ట్రోక్..

# 'బ్రహ్మాండ' దర్శకుడి మృతి

టాలీవుడ్ లో విషాదం చోటు చేసుకుంది. నాలుగు రోజుల క్రితం తెలంగాణ జానపద కళారూపమైన ఒగ్గు కథ నేపథ్యంలో తీసిన 'బ్రహ్మాండం' మూవీ ప్రివ్యూ హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్స్ లో నిర్వహించటం తెలిసిందే. సీనియర్ నటి ఆమని ప్రధాన పాత్రలో నటించిన ఈ మూవీ ప్రివ్యూను చూస్తుండగా.. ఈ మూవీ డైరెక్టర్ సంద్రు నగేష్ అలియాస్ రాంబాబుకు బ్రెయిన్ స్ట్రోక్ రావటం తెలిసిందే. బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి కుప్పకూలిపోయిన 47 ఏళ్ల రాంబాబును హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. తొలుత అపోలో ఆసుపత్రికి తర్వాత నిమ్స్ కు తరలించారు. చికిత్స పొందుతున్న ఆయన మంగళవారం అర్థరాత్రి వేళలో కన్నుమూశారు. ఆయనకు భార్య సరిత ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయన మెదక్ జిల్లా శివ్వం పేట మండలం అల్లీపూర్ నివాసి. ఆయన అంత్యక్రియల్ని బుధవారం పూర్తి చేశారు. సుదీర్ఘ సినీ కెరీర్ రాంబాబు సొంతం. దాదాపు 150 సినిమాలు.. 60 సీరియళ్లకు సహాయ దర్శకుడిగా వ్యవహరించిన ఆయన.. కొన్ని సినిమాలకు దర్శకుడిగా పని చేశారు.తన తాజా సినిమా ప్రివ్యూ వేళ.. బ్రెయిన్ స్ట్రోక్ కు గురి కావటం.. చికిత్స పొందుతూ కన్నుమూయటం సినీ వర్గాల్ని షాక్ కు గురి చేసింది. అదే సమయంలో సుదీర్ఘ కెరీర్ ఉన్న ఇండస్ట్రీకి చెందిన వ్యక్తి.. చికిత్స కోసం అపోలో నుంచి నిమ్స్ కు తరలి వెళ్లటాన్ని పలువురు తప్పుపడుతున్నారు. ఇంత పెద్ద ఇండస్ట్రీ ఉన్నప్పటికీ.. రాంబాబుకు అండగా నిలిస్తే ఏమయ్యేదన్న మాట వినిపిస్తోంది.



Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656